


'రాజముద్ర' తెలుగు దినపత్రికలో ప్రకటనల కోసం సంప్రదించగలరు
సెల్ : 9182 474 575



www.rajamudranews.com

అక్షర రాజముద్ర

ప్రతి అక్షరం - ప్రజల కోసం | తెలుగు దిన పత్రిక

AKSHARA RAJAAMUDHRA | RNI No: TELTEL/2024/86684

| మేడ్చల్-మల్కాజ్‌గిరి | గురువారం | 23.10.2025 | సంపుటి : 2 | సంచిక :258 | పేజీలు : 8 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| MEDCHAL-MALKAJGIRI | Thursday | 23.10.2025 | volume : 2 | Issue : 258 | Pages : 8 | Cost : 2/- |



**విలేకరులు కావలెను**

'రాజముద్ర' తెలుగు దినపత్రికలో పని చేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. తెలుగు భాషలో ప్రావీణ్యం, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తి, సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం, కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్నవారికి ఆహ్వానం పలుకుతోంది.

సంప్రదించాల్సిన చిరునామా..

సెల్ : 9182 474 575


# చెక్ పోస్టులు రద్దు



## సిఎం ఆదేశాలతో తక్షణ చర్యలు

### ఆగమేఘాలమిద రవాణా శాఖ నిర్ణయం

### నంబర్ ప్లేట్ రికగ్నేషన్ అమలు

**తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రహదారులపై ఉన్న రవాణా చెక్ పోస్టులను వెంటనే ఎత్తివేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సంచలన ఆదేశాలిచ్చారు. దీంతో తక్షణమే ఈ నిర్ణయాన్ని అమలు చేస్తున్నట్లు రవాణా శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. సాయంత్రం 5 గంటల్లోగా మూసివేతపై పూర్తి నివేదికను ఇవ్వాలని సంబంధిత అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.**



హైదరాబాద్, అక్టోబర్ 22 : సీఎం రేవంత్ ఆదేశాలతో తక్షణమే చెక్‌పోస్టుల కార్యకలాపాలు నిలిపివేయాలని ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ ఆకస్మిక, తక్షణ ఆదేశాలు జారీ చేశారు. చెక్ పోస్టుల వద్ద ఉన్న సిబ్బందిని వెంటనే వేరే బాధ్యతల్లో

- మిగతా 2 లో..

## రెండేళ్లలో ఉస్మానియా పూర్తి

**ఆధునిక పద్ధతుల్లో అవసరాల మేరకు నిర్మాణాలు**

- ఆస్పత్రికి అసవరమైన వైద్య పరికారలు సిద్ధం చేయాలి
- ప్రజలకు ఇబ్బంది లేకుండా సమన్వయంతో ముందుకు సాగాలి
- అధికారులతో సమిక్షలో సిఎం రేవంత్ స్పష్టమైన ఆదేశాలు

02



## బీసీ రిజర్వేషన్లు.. స్థానిక ఎన్నికలపై చర్చ?

### నేడు తెలంగాణ కేబినేట్ భేటీ

### కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం

హైదరాబాద్,అక్టోబర్22 : తెలంగాణ మంత్రి వర్గంసీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం సచివాయలంలో సమావేశం కానుంది. మధ్యాహ్నం 2 గంటలకు సచివాలయంలో ఈ సమావేశం జరగనుంది. ఈ కేబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు, సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు భవిష్యత్ కార్యాచరణపై కేబినెట్ చర్చించనుంది. దీంతో ఇటీవల భేటీలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఇద్దరు పిల్లల నిబంధన ఆర్డినెన్సుకు మంత్రివర్గం ఆమోదం తెలపనుంది. అలాగే, ఎస్ఎల్‌బిసి పునరుద్ధరణ పనులు, ఎస్ఆర్ఎస్‌పి రెండో దశకు రాంరెడ్డి దామోదర రెడ్డి పేరు, కాళేశ్వరం పునరుద్ధరణ సహా పలు ప్రాజెక్ట్ పనుల పై మంత్రి వర్గం చర్చించనున్నట్లు సమాచారం. ముఖ్యంగా

- మిగతా 2 లో..



07

**భారీగా దిగొచ్చిన పసిడి..**

ఒక్క రోజులోనే రూ.9వేలు తగ్గిన బంగారం



04

**మహిళలను ఉగ్రకుట్రలోకి లాగే యత్నం**

ఉగ్రవాదంపై జైషె ఆన్‌లైన్ కోర్సులకు ప్లాన్



07

**భారీగా పెరిగిన సత్య నాదెళ్ల వేతనం రూ.846 కోట్లు**

### ఫీజు రియింబర్స్‌మెంట్ చెల్లించలేని స్థితిలో

## కాంగ్రెస్ ప్రభుత్వం

### దౌర్భగ్యస్థితి కాంగ్రెస్ సర్కారు : బండిసంజయ్ ఫైర్

**పెండింగ్ బకాయిలు అడిగితే బ్లాక్ మెయిల్ లాగా సీఎం రేవంత్‌రెడ్డి ఫీల్ అవుతున్నారని, కనీసం ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇతరత్రా పెండింగ్ బిల్లులు చెల్లించలేని స్థితిలో కాంగ్రెస్ సర్కారు ఉన్నదని కేంద్రమంత్రి బండిసంజయ్ ఫైర్ అయ్యారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్య శ్రీ బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలరాస్తున్నారంటూ ఫైర్ అయ్యారు.**



02

### మైనర్‌పై అత్యాచరం

## 32ఏళ్ల జైలు

### నల్లగొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు

**పోక్సో కోర్టు సంచలన తీర్పునిచ్చింది. మైనర్‌పై అత్యాచారం కేసులో దోషికి 32యేళ్ల జైలు శిక్ష విధించింది. శిక్షతోపాటు 75వేల రూపాయల జరిమానా విధిస్తూ పోక్సో కోర్టు ఇంఛార్జీ జడ్జి రోజారమణి తీర్పును వెలువరించింది. 2022 లో నల్లగొండ టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జరిగిన బాలిక కిడ్నాప్, అత్యాచారం కేసులో ఈతీర్పునిచ్చింది.**



నల్లగొండ,అక్టోబర్22 : వివరాల్లోకి వెళితే.. 2022 సెప్టెంబర్ 20న నార్కట్‌పల్లి మండలం ఎల్లారెడ్డిగూడెం కు చెందిన బాలిక నల్లగొండ టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కిడ్నాప్‌నకు గురైంది. పోలీసుల విచారణలో పానగల్‌కు

- మిగతా 2 లో..

## రవాణాశాఖలో ఎఐ

### షోరూముల్లోనే వాహన రిజిస్ట్రేషన్ల పరిశీలన

ఢిల్లీ కాలుష్యం దృష్ట్యా హైదరాబాద్‌పై ప్రత్యేక దృష్టి

అధికారులతో సమీక్షించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**ఢిల్లీలో కాలుష్యం ఎలా ఉందో అందరం చూస్తూనే ఉన్నామని.. అలాంటి పరిస్థితులు హైదరాబాద్‌లో రాకుండా ప్రణాళికలు చేపట్టినట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఖైరతాబాద్ రవాణా శాఖ కార్యాలయం లో ఆయన మిడియాతో మాట్లాడారు.**



02

## మాటలు ఘనం.. ఆచరణశూన్యం

### గాలి మాటలతో ఎంతకాలం మోసం

### మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

**రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనలు ఘనంగా ఉన్నప్పటికీ ఆచరణలో మాత్రం శూన్యం అని ఆయన అన్నారు. గాలి మాటలతో ప్రజలను ఎంతకాలం మోసం చేస్తారని హరీష్ రావు ప్రశ్నించారు.**



02



## మాగంటి సునీత నామినేషన్ సక్రమమే

### తిరస్కరించాలన్న అభ్యర్థనను తోసిపుచ్చిన ఇసి

హైదరాబాద్, అక్టోబర్ 22 : జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో పోటీ చేస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి మాగటి సునీత నామినేషన్ సక్రమంగానే ఉందని ఇసి ధృవీకరించి ంది. ఆమె నామినేషన్‌పై అభ్యంతరాలను కూడా తోసిపుచ్చింది. జూబ్లీహిల్స్‌లో

- మిగతా 2 లో..



06

**మ్యూజియంలో రూ.895కోట్ల నగలు చోరీ**



07

**యూకేకు వెళ్లే విద్యార్థులకు చేదు వార్త**

ఇకపై ఏటా ట్యూషన్ ఫీజుల పెంపు

## భారత్‌పై సుంకాలు 15 శాతం తగ్గే చాన్స్

**ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై అమెరికా ఆసక్తి**

**టారిఫ్‌లు 15-16శాతానికి తగ్గే ఛాన్స్..**



04

**వాషింగ్టన్, అక్టోబర్ 22 :** భారత్-అమెరికా మధ్య వాణిజ్య ఒప్పం దం అతిత్వరలో ఖరారయ్యే సంకేతాలు కన్పిస్తున్నాయి. ఈ ట్రేడ్ డీల్‌తో భారత్‌పై ట్రంప్ టారిఫ్‌లు భారీగా దిగి రానున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం 50శాతం ఉన్న టారిఫ్‌లు.. 15-16 శాతానికి తగ్గే అవకాశం ఉందట. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ ఆంగ్ల మీడియా కథనం వెల్లడించింది. అటు కేంద్ర ప్రధాన ఆర్థిక సలహాదారు వి.అనంత నాగేశ్వరన్ కూడా వాణిజ్య ఒప్పందం ఖరారుపై విశ్వాసం వ్యక్తంచేశారు. "ట్రేడ్ డీల్‌కు సంబంధించి నా వద్ద ఎలాంటి ఇన్‌సైడర్ సమాచా రం లేదు. కాకపోతే రాబోయే రెండు నెలలు లేదా అంతకంటే ముందే ఇరుదేశాలు సమస్యలను పరిష్కరిం చుకొని ఒప్పందంపై ఏకాభిప్రాయానికి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.

# బకాయిలు అడిగితే బ్లాక్‌మెయిల్ చేసినట్టా..?

## కేంద్ర మంత్రి బండి సంజయ్



**హైదరాబాద్, అక్టోబర్ 22 :** బకాయిలు చెల్లించాల్సిందే అంటూ పట్టుబడిన బండి సంజయ్.. ప్రభుత్వానికి పలు అంశాలపై ప్రశ్నల వర్షం కురిపించారు. బకాయిలు అడిగితే విజిలెన్స్ దాడులతో బ్లాక్ మెయిల్ చేస్తారా? విద్యార్థులు, యాజమాన్యాల భవిష్యత్తుతో చెలగాటమాడతారా? బ్లాక్ మెయిల్ చేస్తే చూస్తూ ఊరుకుంటామా? కమీషన్లు రావనే సాకుతో బకాయిలు చెల్లించడం లేదా? అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీని కూడా కాలరాస్తారా? పదేపదే ఇచ్చిన మాటను తప్పే వాళ్లను ఏమనాలి? బీహార్ ఎన్నికలకు పైసలు ఇక్కడి నుండే పంపుతున్నారు కదా? విద్యార్థుల భవిష్యత్తు కోసం బకాయిలు చెల్లించలేరా? ఈసారి తక్షణమే బకాయిలు మొత్తం చెల్లించా ల్సిందే.. లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు తప్పవు' అంటూ హెచ్చరించారు. విద్యార్థు లు, యాజమాన్యాలతో కలిసి మంత్రులను రోడ్లపై తిరగనీయమని వార్నింగ్ ఇచ్చారు. యాజమాన్యాలూ..... ప్రభుత్వానికి భయపడి సమ్మె విరమిస్తే అంతే సంగతులు.. భవిష్యత్తులో ఎవరూ అండగా నిలబడే పరిస్థితి ఉండదని స్పష్టం చేశారు. ఆరోగ్యశ్రీ బకాయిలపైనా రోడ్డెక్కడం తథ్యమని వెల్లడించారు. మంత్రులు ప్రతి పనికి కమీషన్లు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఆ సొమ్మును కాంగ్రెస్ హైకమాండ్‌కు కప్పం కడుతున్నారంటూ బండి సంజయ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాగా.. ఈరోజు ఉదయం హైదరాబాద్‌లోని నల్లకుంట శంకర్‌మఠ్‌కు చేరుకున్న బండి సంజయ్.. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రుంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విదుశేఖర భారతి స్వామి ఆశీస్సులను కేంద్రమంత్రి అందుకున్నారు.

# మాగంటి సునీత నామినేషన్ సక్రమమే

(మొదటిపేజీ తరువాయి)

విజయం సాధించేందుకు అధికార కాంగ్రెస్, సిట్టింగ్ సీట్‌లో మళ్లీ పాగా వేసేందుకు ప్రతిపక్ష బీఆర్ఎస్ హోరాహోరీగా తలపడుతున్నాయి. ఈ క్రమంలోనే జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఆమె పిల్లలు సైతం ఎన్నికల ప్రచారం సాగిస్తున్నారు. ఈ సమయంలో దివంగత నాయకుడు మాగంటి గోపీనాథ్ మొదటి భార్య తనయుడు ప్రద్యుమ్న బిగ్ ట్విస్ట్ ఇచ్చారు. సునీత, మాగంటి గోపీనాథ్ అసలు భార్యా భర్తలే కాదని ఆరోపించారు. వీరిద్దరూ పెళ్లి చేసుకోలేదని, లివ్ ఇన్ రిలేషన్‌లో ఉన్నారంటూ బాంబ్ పేల్చారు. ఎన్నికల కమిషన్‌కు సునీత ఇచ్చిన అఫిడవిట్‌ను రద్దు చేయాలన్నారు. ఈ మేరకు ఈసీకి ప్రద్యుమ్న వినతి పత్రం అందజేశారు. బుధవారం నాడు ఇదే అంశంపై మీడియాతో మాట్లాడిన ప్రద్యుమ్న.. సునీత మాగంటి గోపీనాథ్ భార్య కాదన్నారు. తన తల్లి మాలినితో గోపీనాథ్‌కు విడాకులు కాలేదని ప్రద్యుమ్న చెప్పుకొచ్చారు. అంతేకాదు.. విడాకులు అవకుండానే గత ఎన్నికల సమయంలోనూ గోపీనాథ్ తన అఫిడవిట్‌లో భార్య స్థానంలో సునీత పేరును పేర్కొన్నట్లు ఆరోపించారు. ఈ అంశంపై ఈసీ చర్యలు తీసుకోవాలని ప్రద్యుమ్న కోరారు. కాగా, ఈ వ్యవహారంపై స్పందించిన ఎలక్షన్ కమిషన్.. మాగంటి గోపీనాథ్‌కు సునీత రెండో భార్య అవునా కాదా అనే విషయాన్ని తేల్చాల్సిన బాధ్యత తమది కాదని స్పష్టం చేసింది. ఈ వ్యవహారం కోర్టులో తేల్చుకోవాల్సి ఉంటుందని ఎన్నికల సంఘం అధికారులు పేర్కొన్నారు. దీంతో మాగంటి సునీత నామినేషన్‌కు లైన్ క్లియర్ అయ్యింది. అంతేకాదు.. ఆమె వేసిన నామినేషన్లను ఈసీ ఆమోదించింది.

# దానం బహిరంగంగానే కాంగ్రెస్‌కు మద్దతు

## మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్, అక్టోబర్ 22 :** తెలంగాణ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. దానం నాగేందర్ బహిరంగంగానే కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నారని చెప్పుకొచ్చారు. ఇదే సమయంలో కొండా సురేఖ, కొండా సుస్మిత వివాదం ముగిసిపోయిందని క్లారిటీ ఇచ్చారు. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ తాజాగా మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో మా స్టార్ క్యాంపెయినర్ లిస్టులో దానం నాగేందర్ పేరు ఉంటే తప్పేంటి?. ముసుగులో గుద్దులాటలు అవసరం లేదు.. దానం నాగేందర్ సపోర్ట్ డైరెక్ట్ చేస్తున్నాడు. మా పార్టీకి మద్దతు ఇస్తే తప్పేంటి?. ఫిరాయింపుల అంశాన్ని స్పీకర్ చూసుకుంటారు. జీవన్ రెడ్డి చాలా రోజుల నుంచి అసంతృప్తితో ఉన్నారు. జీవన్ రెడ్డితో త్వరలోనే మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. కొండా సుస్మిత వ్యాఖ్యలపై కొండా దంపతులు విచారం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో మళ్ళీ ఇలాంటివి జరగవని కొండా దంపతులు ముఖ్యమంత్రితో చెప్పారు. కొండా సురేఖ వివాదం ముగిసింది. రెండు మూడు రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నేను ఢిల్లీ వెళ్తాం. డీసీసీల ఎంపిక ప్రక్రియ పూర్తి చేస్తాం' అని చెప్పుకొచ్చారు.



# మా భద్రత మేం చూసుకుంటాం..

## ఇజ్రాయెల్ అమెరికా రక్షిత ప్రాంతం కాదు : నెతన్యాహు

**ఇజ్రాయెల్ :** ఇజ్రాయెల్ తన భద్రతను తానే చూసుకుంటుందని ప్రధాని బెంజమిన్ నెతన్యాహు పేర్కొన్నారు. తమ దేశం అమెరికా రక్షిత ప్రాంతం కాదని స్పష్టం చేశారు. గాజా కాల్పుల విరమణ ఒప్పందం పురోగతిపై చర్చించేందుకు బుధవారం ఆయన అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌తో భేటీ అయ్యారు. అంతకుముందు ఈమేరకు మాట్లాడారు. గాజాలో అంతర్జాతీయ దళాలను మోహరిస్తే.. భవిష్యత్తులో ఆ ప్రాంతం నుంచి ఎదురయ్యే ముప్పును తిప్పికొట్టేందుకు ఇజ్రాయెల్‌కు పరిమిత అవకాశాలే లభిస్తాయన్న ఆందోళనల నడుమ ఆయన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఇజ్రాయెల్ పర్యటనలో ఉన్న జేడీ వాన్స్ సైతం నెతన్యాహుతో సమావేశం ప్రారంభానికి ముందు విలేకరులతో మాట్లాడారు. శాంతి మార్గంలో అనేక అడ్డంకులు ఉన్నాయని తెలిపారు. "మా ముందు అనేక సవాళ్లు ఉన్నాయి. హమాస్‌ను నిరాయుధీకరణ చేయడం, ఆ సంస్థ ఇకపై ఇజ్రాయెల్‌కు ముప్పు కాదని నిర్ధరించడం, గాజాను పునర్నిర్మించడం వంటి పనులు చేయాల్సి ఉంది. ఇవన్నీ అంత సులభం కాదు. కానీ.. ఆశావహ దృక్పథంతో ఉన్నాం" అని పేర్కొన్నారు. హమాస్, ఇజ్రాయెల్‌ల మధ్య కాల్పుల విరమణ తాను ఊహించిన దానికన్నా మెరుగ్గా సాగుతోందని అంతకుముందు ఆయన వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే.

### ఐరాస సహాయ సంస్థను అనుమతించాలి : ఐసీజే

గాజాలో మానవతా సాయం అందించేందుకు ఐరాస ఏజెన్సీ 'యూఎన్‌ఆర్‌డబ్ల్యూఏ'ను అనుమతించాలని ఇజ్రాయెల్‌ను 'ఇంటర్నేషనల్ కోర్ట్ ఆఫ్ జస్టిస్' సూచించింది. హమాస్‌కు సాయం అందిస్తోందనే కారణంతో పాలస్తీనా శరణార్థుల కోసం పనిచేసే ఐరాస సంస్థ ను ఇజ్రాయెల్ నిషేధించిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై ఐరాస జనరల్ అసెంబ్లీ గత ఏడాది ఐసీజేను ఆశ్రయించింది. ఈ క్రమంలోనే యూఎన్‌ఆర్‌డబ్ల్యూఏ సహా ఐరాస, దాని సంస్థలు అందించే సహాయ కార్యక్రమాలను అనుమతించాలని ఐసీజే అధ్యక్షురాలు యుజీ ఇవాసవా ఆదేశించారు.

# తెలంగాణ రవాణా చెక్ పోస్టుల ఎత్తివేత

(మొదటిపేజీ తరువాయి)

వినియోగించుకోవాలని ఉత్తర్వులు ఇచ్చారు. రహదారులపై వాహనాల రాకపోకలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకోవాలని, చెక్ పోస్టుల వద్ద బోర్డులు, బ్యారికేడ్లు, తొలగించాలని డీటీవోలకు సూచించారు. అలాగే చెక్ పోస్టుల వద్ద ఉన్న రికార్డులు, పరికరాలు, ఫర్నిచర్‌ను డీటీవో కార్యాలయాలకు తరలించాలని ఆదేశించారు. అన్ని ఆర్థిక, పరిపాలనా రికార్డులను సరిచూసి భద్రపరచాలని హుకుం జారీ చేశారు. అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ఏర్పాటు చేసిన రవాణాశాఖ చెక్‌పోస్టుల్లో అవినీతి రవాణా అవుతోంది. కొందరు అధికారులు ప్రైవేటు సిబ్బందిని పెట్టుకుని యథేచ్ఛగా అక్రమ వసూళ్లు కొనసాగిస్తున్నారు. రాష్ట్రంలోని రవాణాశాఖ చెక్‌పోస్టులను రద్దు చేస్తూ జులై ఆఖరి వారంలోనే రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. నెలరోజులు ఆలస్యంగా జీఓ జారీ అయ్యింది. ఉత్తర్వులు వచ్చి దాదాపు రెండు నెలలు గడుస్తున్నా చెక్‌పోస్టులను ఇంకా తొలగించలేదు. జీఎస్టీ అమల్లోకి వచ్చాక చెక్‌పోస్టుల అవసరం దాదాపుగా తగ్గింది. కేంద్రం సూచనల మేరకు దేశంలోని అనేక రాష్ట్రాలు సంవత్సరాల క్రితమే చెక్‌పోస్టులను రద్దు చేశాయి. కానీ తెలంగాణలో కొనసాగుతున్నాయి. ఏడాదిన్నర క్రితమే తెలంగాణలో చెక్‌పోస్టుల రద్దుకు రవాణాశాఖ నిర్ణయం తీసుకున్నా.. కొందరు అధికారుల బలమైన ఒత్తిళ్ల కారణంగా ఇన్నాళ్లు ఆ నిర్ణయం వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు రెండు నెలల క్రితం జీఓ జారీ అయినా అవినీతి అధికారుల తీరు మారలేదు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని చెక్‌పోస్టులు రద్దు చేయాలని రవాణాశాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. చెక్ పోస్టులను ఎత్తివేసిన ప్రభుత్వం వాటి స్థానంలో ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నైజేషన్ (ఏఎన్‌పీఆర్) అనే అడ్వాన్స్ టెక్నాలజీని అందుబాటులోకి తీసుకురానుంది. ఈ అడ్వాన్స్?డ్ కెమెరా సిస్టమ్ హైదరాబాద్ లోని ఖైరతాబాద్ లో ఉన్న ప్రధాన రవాణా శాఖ ఆఫీస్‌కు అనుసంధానమై ఉంటుంది. దీంతో రవాణా శాఖలో పారదర్శకత స్పష్టంగా కనిపించనున్నది. అయితే, ప్రస్తుతం డ్యూటీ చేస్తున్న సిబ్బందికి కొత్త బాధ్యతలు అప్పగించనున్నారు. ఏ వెహికల్ అయినా కెమెరా కండ్లుగప్పి ఇతర మార్గాల ద్వారా రాష్ట్రంలోకి వస్తే.. వాటిని జాతీయ రహదారులపై అడ్డుకొని చర్యలు తీసుకునేందుకు వీలుగా మొబైల్ స్క్వాడ్ లను కూడా రంగంలోకి దింపనున్నారు. ఈ వ్యవస్థపై ముందుగా గూడ్స్ ట్రాన్స్?పోర్ట్ చేసే వాహన యజమానుల అసోషియేషన్ కు ఆర్టీవో అధికారులు అవగాహన కల్పించ నున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే ప్యాసింజర్ వెహికల్స్‌తో పాటు సరకు రవాణా వాహనాల పర్మిట్లు, మిగిలిన అనుమతులన్నీ ముందే ఆన్ లైన్ లో పొందేలా రాష్ట్ర రవాణా శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి అనుమతుల్లేకుండా లేదా నిబంధనలు ఉల్లంఘించి రాష్ట్రంలోకి ప్రవేశిస్తే వెంటనే గుర్తించి చర్యలు తీసుకునేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటి వరకు 15 చెక్ పోస్టుల అంతరాష్ట్ర చెక్ పోస్టుల దగ్గర విధుల్లో ఉన్న సుమారు 70 మంది ఎంవీఐలు, ఏఎంవీఐలు, ఇతర సిబ్బందిని ప్రస్తుతం రవాణా శాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల్లో నియమించనున్నారు. జీఎస్టీ విధానం అమల్లోకి వచ్చిన తర్వాత జాతీయ రహదారులపై రవాణా సమస్యలు లేకుండా, సాఫీగా ప్రయాణం జరిగేందుకు వీలుగా చెక్ పోస్టులను ఎత్తేయాలని గతంలోనే కేంద్రం ఆయా రాష్ట్రాలను ఆదేశించింది.

# రెండేళ్లలో ఉస్మానియా పూర్తి



**హైదరాబాద్, అక్టోబర్ 22 :** గోషామహల్ వద్ద చేపట్టిన ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణం రెండేళ్లలో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఉస్మానియా నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనుల పురోగతిపై సీఎం సమీక్షించారు. నూతన ఆసుపత్రి అవసరాలకు తగినట్లు అధునాతన వైద్య పరికరాలను సమకూర్చుకోవడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అధునాతన పరికరాల ఏర్పాటుకు తగినట్లు గదులు, ల్యాబ్‌లు, ఇతర నిర్మాణాలు ఉండాలని ఇంజినీరింగ్ అధికారులకు సీఎం సూచించారు. ఆసుపత్రి నిర్మాణ పనులతో పాటు స్థానికులకు ఇబ్బంది లేకుండా చుట్టూ రోడ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. నిర్మాణ పనులు వేగవంతం చేయడానికి వైద్యారోగ్య శాఖ, పోలీసు, జీహెచ్‌ఎంసీ, ఆర్‌అండ్‌బీ, విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయ కమిటీని ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఈ కమిటీ క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ పది రోజులకోసారి సమావేశమై ఏవైనా సమస్యలుంటే పరిష్కరించుకుంటూ పనులు వేగంగా జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పనుల వేగవంతానికి సమన్వయ కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. రానున్న వందేళ్ల అవసరాలకు తగిన సదుపాయాలతో కొత్త ఉస్మానియా ఆసుపత్రి ఉండాలని.. ఆధునిక వైద్య పరికరాలతో అత్యాధునిక సదు-పాయాలు కల్పించాలని వెల్లడించారు. ప్రతి 15 రోజులకు ఒకసారి నిర్మాణ సమీక్ష చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచనలు చేశారు. స్థానికులకు ఇబ్బంది లేకుండా రోడ్ల నిర్మాణం చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్‌తో పాటు జిల్లాల్లోనూ ఆసుపత్రుల పనుల పర్యవేక్షణకు అధికారుల నియామకం జరిగిందన్నారు. వచ్చే జూన్ నాటికి అన్ని మెడికల్ కళాశాలలు, ఆసుపత్రుల పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే ట్రాఫిక్, భద్రతా ప్రణాళికలను ముందుగానే సిద్ధం చేయాలని పోలీసులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఈ సమావేశానికి సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీలు శ్రీనివాసరాజు, శేషాద్రి, సెక్రటరీ మాణిక్ రాజ్, హెల్త్ సెక్రటరీ క్రిస్టినా, ఆర్ అండ్ బీ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, ఎంఏ అండ్ యూడీ సెక్రటరీ ఇలంబర్తి, డీజీపీ శివధర్ రెడ్డి, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన హాజరయ్యారు.

# నేడు తెలంగాణ కేబినేట్ భేటీ

(మొదటిపేజీ తరువాయి)

స్థానిక సంస్థల ఎన్నికలపై గురువారం జరిగే సమావేశంలో మంత్రి వర్గం తుది నిర్ణయం తీసుకోనుంది. పాత పద్ధతిలో ఎన్నికలకు వెళ్లాలా? లేదా 42 శాతం రిజర్వేషన్లతో వెళ్లాలా? అనేది దానిపై కేబినెట్ చర్చించనుంది. కాగా ఇప్పటికే ఈ రిజర్వేషన్ల అంశంపై రాష్ట్ర ప్రభుత్వం న్యాయనిపుణ్యులతో ఒక కమిటీ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల అంశాన్ని న్యాయస్థానాల్లో కొట్లాడేందుకు రేవంత్ సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. మరో ఎన్నికల్లో మెజారిటీ స్థానాల్లో విజయం సాధించేందుకు.. ప్రజలను తమ వైపు తిప్పుకునేందుకు కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల్లో ఇచ్చిన మరో హామీని అమలు చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇంతకు ఏ పథకం అమలు చేస్తారన్న దానిపై ఇంకా క్లారిటీ రాలేదు. అయితే రాష్ట్ర మంత్రి వర్గం ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుదనేది ఆసక్తిగా మారింది.

# గాలి మాటలతో ఎంతకాలం మోసం



**హైదరాబాద్, అక్టోబర్ 22 :** ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య నిర్వహణ కోసం నియమించిన స్కావెంజర్లకు 9 నెలలుగా వేతనాలు చెల్లించకపోవడం సిగ్గుమాలిన చర్య అని హరీష్ రావు పేర్కొన్నారు. చిన్న ఉద్యోగుల శ్రమను, కష్టాన్ని గౌరవించడం సర్కార్‌కు ఎందుకు సాధ్యం కాకపోతుందో విమర్శించారు. అలాగే, కాంగ్రెస్ పాలనలో రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు బెనిఫిట్స్ కోసం, స్కావెంజర్లు వేతనాల కోసం నెలలుగా ఎదురుచూస్తూ నరకయాతన అనుభవిస్తున్నారని హరీష్ రావు తెలిపారు. ఈ పరిస్థితి ద్వారా ప్రజలకు సేవలందించిన విశ్రాంత ఉపాధ్యాయులు, ఉద్యోగుల హక్కులు మానసికంగా హానికరంగా ఎదురవుతున్నాయని అన్నారు. మధ్యాహ్న భోజన పథకం కూడా ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఉన్నదని ఆయన విమర్శించారు. 'కేసీఆర్ ప్రారంభించిన సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకం నిలిపివేయబడింది. మధ్యాహ్న భోజన పథకం బిల్లులు చెల్లించకుండా, అమలు గాలికి వదిలివేశారు. మీ సొంత శాఖలో ఉపాధ్యాయులు, ఉద్యోగుల వేతన సమస్యలు కనిపించడం లేదా?' అని హరీష్ రావు ప్రశ్నించారు. ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చి, ఆచరణలో గాలి మాటలకు గురి చేస్తే ఉద్యోగులను మోసం చేయడం అనైతికమని పేర్కొన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం నెలలుగా ఎదురుచూస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయుల ఆవేదన వింటే మనస్సు చెలించిపోతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విశ్రాంత ఉపాధ్యాయులు, ఉద్యోగులకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. స్కావెంజర్ల 9 నెలల పెండింగ్ వేతనాలు కూడా తక్షణమే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వానికి ఆహ్వానించారు. ఈ పరిస్థితి ద్వారా సర్కార్ సొంత మాటల మాయాజాలంలో మిగిలిపోకుండా, ఉద్యోగుల హక్కులను గౌరవించాల్సిన అవసరం ఉందని హరీష్ రావు స్పష్టం చేశారు.

## బాలిక కిడ్నాప్, అత్యాచారం కేసులో

# 32 ఏళ్ల జైలు

(మొదటిపేజీ తరువాయి)

చెందిన గురిజాలా చందు ఎత్తుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. దీంతో చందుపై అదే రోజు నల్లగొండ టూ టౌన్ పీఎస్‌లో బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు పోలీసులు. దఫాలుగా కేసు విచారణ చేపట్టిన నల్లగొండ జిల్లా పోక్సో కోర్టు.. తుది తీర్పును బుధవారం వెలువరించింది. సాక్ష్యాలు విన్న తర్వాత తుది తీర్పు వెల్లడించిన న్యాయమూర్తి రోజారమణి.. నిందితుడు చందూను దోషిగా తేల్చింది.. అతనికి 32ఏళ్ల కారాగార శిక్ష విధించింది. 75వేల రూపాయల జరిమానా తోపాటు బాధితురాలికి రూ. 10 లక్షల పరిహారం ఇవ్వాలని తీర్పునిచ్చింది. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వేముల రంజిత్ కుమార్ వాదనలు వినిపించారు. ఐవోలుగా ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి,డి. చంద్రశేఖర్ రెడ్డి, ప్రస్తుత ఎస్.హెచ్.ఓ సైదులు, సి.ఐ రాఘవరావు వ్యవహరించారు. లైసెన్ ఆఫీసర్ మల్లికార్జున్, నరేంధర్,సి.డి.ఓ సుమన్, భరోసా లీగల్ ఆఫీసర్ కల్పన ఉన్నారు.

# భారత సైన్యంలో 'భైరవ్'..



**న్యూఢిల్లీ :** భారత సైన్యంలో ఆధునిక పరిజ్ఞానం, శక్తిమంతమైన ఆయుధాలతో శరవేగంగా స్పందించే 'భైరవ్' బెటాలియన్‌లు సిద్ధమవుతున్నాయి. నవంబర్ 1న తొలి బెటాలియన్ సైన్యంలో మోహరించనున్నట్లు భారత సైన్యం (పదాతిదళ) డైరెక్టర్ జనరల్ లెఫ్టినెంట్ అజయ్ కుమార్ వెల్లడించారు. వచ్చే ఆరు నెలల్లో ఇటువంటి 25 బెటాలియన్లను సిద్ధం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఒక్కో భైరవ్ యూనిట్‌లో 250 మంది సుశిక్షిత జవాన్లు ఉండనున్నట్లు చెప్పారు. "ఇప్పటికే ఐదు భైరవ్ బెటాలియన్లు ఏర్పాటయ్యాయి. వీటిని నిర్దేశించిన ప్రాంతాల్లో మోహరించారు. అక్టోబర్ 1 నుంచి శిక్షణ కొనసాగుతోంది. నెల చివరి నాటికి పూర్తవనుండగా.. తొలి బెటాలియన్ పూర్తి స్థాయిలో పనిచేస్తుంది. మరో నాలుగు బెటాలియన్ల ప్రక్రియ కొనసాగుతోంది. రానున్న ఆరు నెలల్లో ఇటువంటివి 25 బెటాలియన్లను ఏర్పాటు కానున్నాయి" అని డైరెక్టర్ జనరల్ అజయ్ కుమార్ వెల్లడించారు. భారత సైన్యంలోని ప్రత్యేక బలగాలకు, సంప్రదాయ పదాతిదళాల మధ్య ఉన్న అంతరాన్ని ఇవి భర్తీ చేస్తాయని సైనికాధికారులు చెబుతున్నారు. ఈ భైరవ్ యూనిట్‌లో 250 మంది సుశిక్షిత జవాన్లు, ఏడు నుంచి ఎనిమిది మంది అధికారులు ఉండనున్నారు. సంఖ్యాపరంగా చిన్నగా ఉన్నప్పటికీ చాలా శక్తిమంతమనే చెప్పవచ్చు. సాధారణ పదాతిదళ బెటాలియన్లు చేపట్టలేని, ప్రత్యేక బలగాల అవసరం లేని ఆపరేషన్లను భైరవ్ యూనిట్లు చేపడతాయి. రిస్కు అధికంగా ఉన్న, శత్రు భూభాగంలోకి రహస్యంగా లోతుగా

# రవాణాశాఖలో ఏఐ సాంకేతికత అమలు

**హైదరాబాద్, అక్టోబర్ 22 :** రవాణాశాఖ కార్యాలయాల్లో మధ్యవర్తులు లేకుండా చేస్తాం. ఈ శాఖలో ఏఐ వినియోగాన్ని మరింత పెంచాలని నిర్ణయించాం. ఎలక్ట్రిక్ వాహనాలపై రూ.577 కోట్ల పన్ను మినహాయింపు ఇచ్చాం. దీంతో ఆ వాహనాల విక్రయాలు 0.03 శాతం నుంచి 1.30 శాతానికి పెరిగాయి. వాహన సారథి పోర్టల్‌ను పూర్తిగా అందుబాటులోకి తెచ్చాం. రాష్ట్రంలో వాహనాల సంఖ్య 1.70 కోట్లకు చేరింది. షోరూమ్‌లోనే వాహనాల రిజిస్ట్రేషన్ చేసే అంశంపై ఆలోచన చేస్తున్నాం. ప్రజలు సహకరిస్తేనే.. ట్రాఫిక్ కష్టాలు, కాలుష్యం తగ్గుతుందని మంత్రి పొన్నం అన్నారు. ఇకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ట్రాన్స్‌పోర్ట్ చెక్‌పోస్టులను తక్షణమే మూసివేస్తున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. ఆర్టీఏ చెక్ పోస్టుల రద్దు చాలా పెద్ద నిర్ణయమని పేర్కొన్నారు. చెక్ పోస్టుల విషయంలో మరింత పారద ర్శకత తీసుకొస్తామని.. ఇందులో భాగంగానే ప్రస్తుతమున్న ఆర్టీఏ చెక్ పోస్టులను రద్దు చేసినట్లు తెలిపారు. ప్రతి ఆర్టీఏ కార్యాలయంలో సిమ్యులేటర్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. రవాణా వ్యవస్థలో ఏఐ సేవలు మరింత వినియోగిస్తామని స్పష్టం చేశారు. బుధవారం రవాణా శాఖపై సంబంధిత అధికారులతో మంత్రి పొన్నం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్యం ఏ విధంగా ఉందో అందరం చూస్తున్నామని.. అలాంటి పరిస్థితి హైదరా బాద్‌కు రావొద్దని అన్నారు. ప్రజలు సహకరిస్తేనే ట్రాఫిక్ కష్టాలు, కాలుష్యం తగ్గుతుందన్నారు. రోడ్డు భద్రతపై విద్యార్థులు, ప్రజలు, వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నామని.. రూల్స్ అతిక్రమిస్తే లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వొద్దని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. వాయు కాలుష్యాన్ని తగ్గించాలనే లక్ష్యంలో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాలకు రాయితీలు ఇస్తున్నామని.. ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. వాహనాల స్క్రాపింగ్ విషయంలో కొత్త పాలసీ తీసుకొస్తున్నామని చెప్పారు. వాహనాల స్క్రాపింగ్‌ను ప్రైవేట్ సంస్థలకు అప్పగించేందుకు యోచిస్తున్నామన్నారు.

## బైక్‌పై కిడ్నాపర్లను వెంబడించి..

# సినీఫక్కీలో యువతిని కాపాడి

**ఒడిశా :** బైక్‌పై వెళ్తున్న ఓ వ్యక్తి సినీఫక్కీలో ఓ యువతిని కిడ్నాపర్ల చెర నుంచి కాపాడాడు. ఒడిశాలోని జాజ్‌పూర్ జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఓ యువతి తన స్నేహితురాలితో కలిసి జరకా బజార్ ప్రాంతం నుంచి మురారిపుర్‌లోని ఇంటికి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా మార్గమధ్యంలో మరో బైక్‌పై వచ్చిన గుర్తుతెలియని వ్యక్తులు వారిని అడ్డుకున్నారు. అంతలోనే మరో కారులో వచ్చిన ముగ్గురు వ్యక్తులు.. ఆమెను కారులోకి బలవంతంగా ఎక్కించుకుని, పరారయ్యేందుకు చూశారు. అంతలోనే ఎదురుగా వస్తున్న ఓ ద్విచక్రవాహనదారుడు ఆమె కేకలు విన్నాడు. అనుమానం వచ్చి కారును వెంబడించాడు. చివరకు కారును అడ్డుకున్నాడు. స్థానికులూ అక్కడ గుమిగూడారు. ఈ క్రమంలో కిడ్నాపర్లతో వాగ్వాదం జరిగింది. జనాలు పెరుగుతుండటం, వారు పోలీసులకు సమాచారం అందించడం చూసి నిందితులు అక్కడినుంచి కారులో పారిపోయారు. యువతిని అడ్డుకునేందుకు ఉపయోగించిన బైక్‌ను అక్కడే వదిలేయడంతో.. పోలీసులు దాన్ని స్వాధీనం చేసుకున్నారు. బైక్ యజమానిని అదుపులోకి తీసుకున్నారు. నిందితులను పట్టుకునేందుకు గాలింపు చర్యలు ముమ్మరం చేసినట్లు తెలిపారు.



# బంగాళాఖాతంలో అల్పపీడనం

## నాలుగు రోజుల పాటు తేలికపాటి నుంచి భారీ వర్షాలు



**హైదరాబాద్, అక్టోబర్ 22 :** నైరుతి బంగాళాఖాతంలో బుధవారం అల్పపీడనం ఏర్పడింది. పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ గురువారం మధ్యాహ్నం నాటికి ఉత్తర తమిళనాడు, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాలకు ఆనుకొని ఉన్న నైరుతి, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా మారుతుందని వాతావరణశాఖ పేర్కొంది. ఆ తర్వాత పశ్చిమ–వాయువ్య దిశగా ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ కోస్తాంధ్ర వైపు కదులుతూ రాబోయే 24గంటల్లో మరింత బలపడే అవకాశాలున్నాయని తెలిపింది. ఈ క్రమంలో తెలంగాణలో నాలుగు రోజుల పాటు తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. బుధవారం ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ పేర్కొంది. గురువారం కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. శుక్రవారం వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, రంగారెడ్డి, మేడ్చల్, వికారాబాద్, నాగర్ కర్నూల్, నారాయణపేట జిల్లాలో అక్కడక్కడ మోస్తరు వర్షాలు పడే సూచనలున్నాయని చెప్పింది. శనివారం వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడే అవకాశం ఉందని చెప్పింది. ఆదివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, హన్మకొండ జిల్లాల్లో వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని చెప్పింది. ఈ మేరకు వాతావరణశాఖ ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

## పత్రికా కార్యాలయాలపై దాడులు దారుణం : అల్లం నారాయణ



**హైదరాబాద్, అక్టోబర్ 22 :** రాష్ట్రంలో ఎప్పుడూ లేనంతగా వార్తా పత్రికల కార్యాలయాలపై భౌతిక దాడులకు ప్రయత్నించడం, జర్నలిస్టులను భయ భ్రాంతులకు గురిచేయడం దుర్మార్గమైన చర్య అని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి అస్కాని మారుతిసాగర్ పేర్కొన్నారు. వరంగల్ జిల్లా నమస్తే తెలంగాణ ఎడిషన్ కార్యాలయంపైకి అధికార పార్టీకి చెందిన వందలాది కార్యకర్తలు వెళ్లి దాడికి ప్రయత్నించారని, అడ్డుకున్న సిబ్బందిని దుర్భాషలాడారని, తాము దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. వార్తల విషయంలో బేధాభిప్రాయాలు ఉన్నప్పుడు న్యాయపరంగా, చట్టపరంగా ముందుకు వెళ్లాలి తప్ప ఈ రకమైన భౌతిక దాడులకు ప్రయత్నించడం ఎంత మాత్రం సమంజసం కాదని, బావ ప్రకటన స్వేచ్ఛకు ఇది గొడ్డలిపెట్టని వారు ఆవేదన వ్యక్తంచేశారు. రాజ్యాంగం కల్పించిన మీడియా స్వేచ్ఛ హక్కును హరించే విధంగా రాజకీయ పార్టీలు వ్యవహరించదాన్ని వారు తప్పుపట్టారు. దాడికి పరోక్షంగా కారకులైన వారితోపాటు ప్రత్యక్షంగా పాల్గొన్న వారు ఎంతటి వారైనా వాళ్లపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ రకమైన దాడులకు పూనుకుంటే జర్నలిస్టు సమాజం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. జర్నలిస్టు సంఘాలు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేసి ప్రజలకు వాస్తవాలను వివరిస్తాయని చెప్పారు.

## రాజన్న దర్శనాలను నిలిపేసిన అధికారులు

**వేములవాడ, అక్టోబర్ 22 :** కార్తీక మాసం కావడంతో వేములవాడ రాజన్నకు భక్తుల తాడికి విపరీతంగా పెరిగింది. అయితే ఉదయం నుంచి స్వామివారికి మొక్కులు చెల్లించుకునే క్రమంలో తలనీలాలు సమర్పించుకొని దర్శనానికి రాగా బంద్ చేసినట్లుగా భద్రతా సిబ్బంది వెల్లడించడంతో భక్తులు ఆగ్రహం వ్యక్తంచేశారు. స్వామివారిని దర్శించుకునేందుకు ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని చాలా ప్రాంతాల నుంచి వచ్చామని భక్తులు వెల్లడించారు. ఉదయం స్వామివారికి అభిషేకం చేసుకునే భక్తులకు మాత్రం అనుమతినివ్వగా భక్తుల సంఖ్య పెరిగిపోతుండడంతో ఆలయంలో రేకుల షెడ్డు తొలగించే పనుల్లో భాగంగా బంద్ చేసినట్లుగా ఆలయ అధికారులు వెల్లడించారు. ప్రచార సాధనాలు పెరిగాయని, ముందస్తు సమాచారం ఇచ్చి ఆలయాన్ని మూసివేస్తే బాగుంటుంది కదా అని భక్తుల అభిప్రాయపడ్డారు. ఒక్కసారిగా భక్తులు ఉత్తర ద్వారం వద్ద చేరుకొని ఉన్న కాస్త భక్తులైన దర్శించుకునేందుకు అనుమతి ఇవ్వాలని అధికారులను ప్రాధేయపడ్డారు. అధికారుల ఆదేశాల మేరకే భక్తులను నిలిపివేశామని భద్రత సిబ్బంది వెల్లడించడంతో గంటల తరబడి భక్తులు అవకాశం కోసం ఎదురు చూశారు. ఇక చేసేదేమీ లేక కొందరు భక్తులు బయట నుండే స్వామి వారికి దండం పెట్టి వెను తిరిగారు. మరోవైపు ఆలయంలో భక్తుల దర్శనాల నిలిపివేతపై స్పష్టమైన ప్రకటన ఇప్పటివరకు అధికారికంగా ఇవ్వకపోగా, గందరగోళాల మధ్య భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## రూపాయి బలోపేతానికి ఆర్‌బీఐ చర్యలు



**న్యూఢిల్లీ, అక్టోబర్ 22 :** అమెరికా కఠిన నిర్ణయాలు, అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో తీవ్ర ఒత్తిడికి గురవుతున్న భారత రూపాయికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాఅండగా నిలిచింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ మరింత దిగజారకుండా నిరోధించేందుకు భారీ ఎత్తున చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఆగస్టు నెలలో ఏకంగా 7.69 బిలియన్ అమెరికన్ డాలర్లను (సుమారుగా రూ.67 వేల కోట్లు) మార్కెట్లో విక్రయించినట్లు ఆర్బీఐ తన తాజా బులెటిన్‌లో వెల్లడించింది. ఇటీవల డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ రికార్డు స్థాయిలో 88కి పడిపోయింది. ఆగస్టు నెలలో రూపాయి విలువ 1.6 శాతం వరకు క్షీణించడంతో కేంద్ర బ్యాంక్ జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. సాధారణంగా మార్కెట్లో డాలర్‌కు డిమాండ్ పెరిగినప్పుడు రూపాయి బలహీనపడుతుంది. అలాంటప్పుడు ఆర్బీఐ తన విదేశీమారక నిల్వల నుంచి డాలర్లను అమ్ముతుంది. దాంతో మార్కెట్లో డాలర్ల సరఫరా పెరిగి, రూపాయి విలువ స్థిరపడుతుంది. జూలై నెలతో పోలిస్తే ఆగస్టులో ఆర్బీఐ విక్రయించిన డాలర్లు ఏకంగా మూడు రెట్లు అధికం కావడం గమనార్హం. మార్కెట్లో తీవ్రమైన అనిశ్చితి ఉన్నప్పుడు మాత్రమే తాము జోక్యం చేసుకుంటామని ఆర్బీఐ స్పష్టం చేసింది. ఒకవైపు డాలర్లను విక్రయిస్తూనే మరోవైపు ఆర్బీఐ వ్యూహాత్మకంగా బంగారం నిల్వలను పెంచుకుంటోంది. రెండు నెలల విరామం తర్వాత సెప్టెంబర్‌లో కొత్తగా 200 కిలోల పసిడిని కొనుగోలు చేసింది.దాంతో ఆర్బీఐ దగ్గరున్న మొత్తం బంగారం నిల్వలు 880.18 టన్నులకు చేరాయి. వాటి విలువ సుమారు రూ. 8.36 లక్షల కోట్లుగా ఉంది. ఏ దేశ కేంద్ర బ్యాంకు వద్దనైనా బంగారం నిల్వలు ఎక్కువగా ఉంటే ఆ దేశ ఆర్థిక వ్యవస్థ, కరెన్సీపై అంతర్జాతీయంగా నమ్మకం పెరుగుతుంది. సంక్షోభ సమయాల్లో బంగారం సురక్షితమైన ఆస్తిగా పనిచేస్తుంది. విదేశీ మారక నిల్వల్లో డాలర్ల వంటి కరెన్సీలు ఉన్నప్పటికీ, బంగారం నిల్వలు ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వాన్ని ఇస్తాయి. అధిక బంగారం నిల్వలు దేశ రేటింగ్ మెరుగుపడటానికి కూడా దోహదపడతాయి. తద్వారా తక్కువ వడ్డీకే అంతర్జాతీయ రుణాలు పొందే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో ఆర్బీఐ చేపడుతున్న ద్వంద్వ వ్యూహం రూపాయిని బలోపేతం చేయడానికేనని విశ్లేషకులు భావిస్తున్నారు.



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

### కోదండరామ్ మద్దతు కోరిన టీపీసీసీ చీఫ్

**హైదరాబాద్, అక్టోబర్ 22 :** జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నిక నేపథ్యంలో రాజకీయ చర్చలు వేడెక్కాయి. ఈ క్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ బుధవారం తెలంగాణ జన సమితి (టీజేఎస్) కార్యాలయంలో ఆ పార్టీ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండ రామ్‌ను కలిశారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతు ఇవ్వాలన్న అంశంపై ఇద్దరి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. కోదండరామ్‌తో జరిగిన సమావేశం అనంతరం టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ ఆవిర్భావంలో కోదండరామ్ పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ఆయన నిస్వార్థంగా, నిజాయితీతో రాష్ట్ర సాధన కోసం కృషి చేశారని గుర్తుచేశారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఎలా నిరంకుశంగా మారిందో అందరికీ తెలుసని మహేష్ గౌడ్ వ్యాఖ్యానించారు. ఆ పాలన నుంచి విముక్తి కోసం కాంగ్రెస్, టీజేఎస్ సహా ప్రజాసంఘాలన్నీ కలిసి 2023 ఎన్నికల్లో పోరాడిన విషయాన్ని గుర్తు చేశారు. 'కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంలో టీజేఎస్ సహకారం ఎంతో విలువైనది. దాన్ని మేము ఎప్పటికీ మరవం,' అని తెలిపారు. ఉద్యోగ నియామక రూపకల్పనలో కోదండరామ్ సలహాలు, సూచనలు ఎంతో విలువైనవని మహేష్ గౌడ్ అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా పాలన కొనసాగుతుందని హామీ ఇచ్చారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో యువ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని టీజేఎస్‌ను కోరారు. సీపీఐ, సీపీఎం, ఏఐఎంఐఎం మాదిరిగా టీజేఏసీ మద్దతు కూడా కోరినట్లు తెలిపారు. ఇక బీజేపీ నేతలపై తీవ్రంగా విరుచుకుపడ్డ ఆయన? 'కేంద్రమంత్రి స్థాయిలో ఉన్న బండి సంజయ్ ఏమి మాట్లాడుతున్నారో తనకే అర్థమవుతున్నదా? మత విద్వేషాలు రెచ్చగొట్టి, సెంటిమెంట్లు రాజేసి లబ్ది పొందాలన్నదే బీజేపీ పన్నాగం,' అని మండిపడ్డారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో మతవాద శక్తులకు బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చిందని వ్యాఖ్యానించారు. మిత్రపక్షాలతో ఇచ్చిన మాటను కాంగ్రెస్ నిలబెట్టుకుంటుందని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా పాలన కొనసాగుతుందని మహేష్ గౌడ్ స్పష్టం చేశారు.

## సకాలంలో మేడారం మహాజాతర ఏర్పాట్లు

### అధికారులతో సమీక్షించిన గిరిజన శాఖ కార్యదర్శి



**హైదరాబాద్, అక్టోబర్22 :** మేడారం మహాజాతర ఏర్పాట్లపై సచివాలయంలో గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్ సమీక్షా సమావేశం నిర్వహించారు. మేడారం జాతరకి గిరిజన సంక్షేమ శాఖ రూ. 150.00 కోట్లు మంజూరు చేయగా అందులో రూ. 90.00 కోట్లు సివిల్ వర్క్స్ కు, రూ. 60.00 నాన్ సివిల్ వర్క్స్ కు ఉద్దేశించారు. ఈ సమావేశంలో సివిల్ వర్క్స్ స్టేటస్, నాన్ సివిల్ వర్క్స్ యాక్షన్ ఎ÷–లాన్ మీద సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సబ్యసాచి ఘోష్ ములుగు జిల్లా కలెక్టర్ శ్రీ దివాకర్ గారితో కలిసి మాట్లాడుతూ మేడారం జాతర ఏర్పాట్లను మొత్తం 8 జోన్లు, 31 సెక్టార్లుగా విభజించినట్లు తెలిపారు. జోన్?3 జంపన్న వాగు ప్రాంతంగా నిర్ణయించబడింది. జాతర సమయంలో 10 నుండి 12 వేలమంది పోలీసు సిబ్బంది విధుల్లో పాల్గొననున్నారు. ప్రతి జోన్‌కు ఒక జోనల్ ఆఫీసర్ను నియమించనున్నారు.24 శాశ్వత టవర్స్, 20 సెల్–ఆన్–వీల్స్, 350 వై–ఫై పాయింట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.కోర్ రూట్లు మరియు పార్కింగ్ ప్రదేశాలను గుర్తించారు. మొత్తం 49 పార్కింగ్ ప్రదేశాలు (1050 ఎకరాలు) గుర్తించబడి, దాదాపు 4.5 నుండి 6 లక్షల వాహనాలు నిలిపే సదుపాయం కల్పించబడుతుంది. ఏర్పాట్లు నవంబర్ 30 నాటికి పూర్తవుతాయని తెలిపారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో కచ్చా నుండి డబుల్ లేన్ రూపంలో అభివృద్ధి చేస్తున్నారు. వీటిలో భాగంగా వైల్డ్‌లైఫ్ శాంక్చువరీలోని రహదారులు కూడా చేర్చబడ్డాయి. 42 కోట్లతో ఆలయం చుట్టూ రహదారులు, మరియు 92 కోట్లతో ప్రధాన రహదారులు నిర్మించబడుతున్నాయి. జాతర సమయానికి ముందు, మధ్య మరియు తరువాత ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు ప్రత్యేక జాతర సందర్శనలు చేపట్టనున్నట్లు తెలిపారు.జంపన్న వాగు వద్ద తాత్కాలిక రహదారి కూలిపోయిన కారణంగా మరమ్మత్తు పనులు వేగంగా జరుగుతున్నాయి. 517 బోరుపాయింట్లు/నీటి వనరులు, 250 కిలోమీటర్ల రహదారులపై లైటింగ్ పనులు జరుగుతున్నాయి. స్థానికుల సహకారంతో 6 స్లాటర్ సెంటర్లు ఏర్పాటు చేయబడ్డాయి. జంపన్న వాగు పునరుద్ధరణ పనులు సాగిస్తున్నట్లు ఇరిగేషన్ శాఖ అధికారులు తెలిపారు.9,111 విద్యుత్ స్తంభాలు, 259 ట్రాన్స్ఫార్మర్లు అమర్చే పనులు విద్యుత్ శాఖ చేపట్టింది. జాతర ప్రాంతమంతా ఎండోమెంట్స్ శాఖ ఆధ్వర్యంలో ప్రకాశ ఏర్పాట్లు (ఇల్యూమినేషన్) చేయనున్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, ప్రపంచ ప్రసిద్ధి గాంచిన మేడారం సమ్మక్క?సారలమ్మ జాతర విజయవంతంగా జరిగేలా ఏర్పాట్లు పూర్తి చేయాలని శ్రీ సబ్యసాచి ఘోష్ ఆదేశించారు. మావేశంలో లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీజీపీ శ్రీ మహేష్ భగత్, ములుగు, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు, ములుగు ఎస్పీ, ఇతర సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మంచినీటి సరఫరాకు అంతరాయం

**హైదరాబాద్, అక్టోబర్ 22 :** మంచి నీటి సరఫరా పైప్‌లైన్ మరమ్మతులు, లీకేజీ, సింగూరు ప్రాజెక్టుకు సంబంధించిన పైప్‌లైన్‌లో సమస్యలు వంటి వివిధ కారణాలతో హైదరాబాద్ పరిధిలో పలుచోట్ల మంచినీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతూనే ఉంది. తాజాగా కోదండాపూర్ నుంచి గొడకొండ్ల వరకు ఉన్న హైదరాబాద్ మహానగరానికి మంచి నీటిని సరఫరా చేస్తున్న కృష్ణ డ్రింకింగ్ వాటర్ సప్లై ప్రాజెక్ట్ (కేడీడబ్ల్యూఎస్పీ) ఫేజ్– 1 సంబందించిన పైప్ లైన్ కు అత్యవసర మరమ్మత్తు పనులను చేపట్టనున్నారు. ఈ నేపధ్యంలో ఈ రోజు కృష్ణ డ్రింకింగ్ వాటర్ సప్లై ప్రాజెక్ట్ ఫేజ్ 1 కింద ఉన్న రిజర్వాయర్ల పరిధిలో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుంది. దీంతో కొన్ని ప్రాంతాల వారు ముఖ్యంగా సైదాబాద్, సంతోష్ నగర్, బొగ్గుల కుంట, నల్ల కుంట వంటి అనేక ప్రాంతాలు నీటి కొరతను ఎదుర్కొనున్నాయి.




## అమెజాన్‌లో భారీగా ఉద్యోగాల కోత

### రోబోలతో పనిచేసేలా ప్లానింగ్

**వాషింగ్టన్, అక్టోబర్ 22 :** 2033నాటికి అమెజాన్ ఐదులక్షల మంది ఉద్యోగులను రోబోలతో భర్తీ చేయనుంది. అంతర్గత పత్రాలు, సమీక్షించిన ఇంటర్వ్యూలను ఉదహరిస్తూ జాతీయ మీడియా మంగళవారం ఈ అంశంపై ఒక నివేదికను ప్రచురించింది. 2027 నాటికి యాంత్రీకరణ 1,60,000 అదనపు ఉద్యోగాలను నివారించగలదని సంస్థ విశ్వసిస్తోందని పేర్కొంది. దీంతో అమెజాన్ ఉద్యోగుల నియామకాల వేగాన్ని తగ్గించనుందని నివేదిక తెలిపింది. అమెజాన్ రోబోటిక్స్ బృందం కంపెనీ మొత్తం కార్యకలాపాల్లో 75శాతం యాంత్రీకరణను పరిశీలిస్తున్నట్లు వెల్లడించింది. ఈ చర్య ఇప్పటి నుండి 2027 వరకు సంస్థ 12.6 బిలియన్ డాలర్లు (సుమారు 1105 కోట్లు ) ఆదా చేసేందుకు అనుమతిస్తుంది. వినియోగదారులకు అందించే ఒక్కో వస్తువుపై 30 సెంట్లు ఆదా చేయగలదని పేర్కొంది.

## జంటజలాశయాలకు వరదనీరు

### రెండు గేట్లు ఎత్తి నీటి విడుదల

**హైదరాబాద్, అక్టోబర్22 :** జంట జలాశయాలు మరోమారు నిండు కుండల్లా కళకళలాడుతున్నాయి. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాలు మరోసారి నిండాయి. వికారాబాద్, తాండూర్, మోమిన్?పేట, మొయినాబాద్ పరిసర ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో భారీగా వస్తున్నది. వరద ఉధృతి పెరగడంతో గేట్లు తెరిచి దిగువకు మూసీలోకి నీటిని వదులుతున్నారు. ఈ జలాశయాలకు సంబంధించి రెండు గేట్లను పైకి ఎత్తారు జలమండలి అధికారులు. జలాశయాల గేట్లను ఎత్తి నీటిని మూసిలోకి వదిలిపెడుతున్నారు. హిమాయత్ సాగర్ రెండు గేట్లు ఎత్తి 1365 క్యూసెక్కుల నీటిని, ఉస్మాన్ సాగర్ నుంచి రెండు గేట్లు ఎత్తి 460 క్యూసెక్కుల నీటిని మూసిలోకి వదులుతున్నట్లు అధికారులు తెలిపారు. హిమాయత్ సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 1,763.35, ఉస్మాన్ సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 1,789.8 అడుగులు ఉన్నట్లు జలమండలి అధికారులు తెలిపారు.

## మూసారాంబాగ్ పాత వంతెన కూల్చివేత

### వాహనరాకపోకలకు సురక్షితం కాదని నిర్ణయం

**హైదరాబాద్, అక్టోబర్ 22 :** మూసారాంబాగ్ పాత బ్రిడ్జి ప్రస్థానం ఇక ముగిసింది. ఇక్కడ ఇప్పటికే ఓవైపు కొత్త బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగుతుండగా, పాత బ్రిడ్జి ఇటీవల వచ్చిన భారీ వరదలకు కోతకు గురైంది. దీంతో పటిష్టను పరిశీలించిన జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ అధికారులు వాహనాల రాకపోకలకు బ్రిడ్జి సురక్షితం కాదని తేల్చారు. దీంతో మూసారాంబాగ్ బ్రిడ్జిని కూల్చి వేస్తున్నారు జీహెచ్ఎంసీ అధికారులు. నూతన హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణంలో ఉండగానే పాత బ్రిడ్జిని కూల్చి వేస్తున్నారు అధికారులు . అంబర్ పేట నుంచి దిల్ సుఖ్ నగర్ వెళ్లేందుకు వాహనదారులు ప్రత్యామ్నాయంగా గోల్నాక బ్రిడ్జిపై నుంచి వెళ్లవలెను. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న కొత్త బ్రిడ్జి పనులను కూడా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఇప్పటికే కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఆదేశించారు. వచ్చే ఏడాది మార్చిలోపు కొత్త బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలని, అప్పటివరకు రాకపోకలు పూర్తిగా నిలిపివేయాలని నిర్ణయించారు. మొన్నటి వరదలతో ఈ పనులను వెంటనే పూర్తి చేయాలని టా÷–గ్గ÷ట్ పెట్టుకున్నారు. ఇప్పుడు ఈ పనులు పూర్తయితే వరదలు వచ్చిన సమయంలో వాహనదారులకు ఇబ్బందులు ఉండవని అధికారులు చెప్తున్నారు.

## హరీశ్‌రావును విమర్శిస్తే ఊరుకోం

### ఎన్నికల హామీలు అమలు చేయాలి : గాదరి కిశోర్



**హైదరాబాద్, అక్టోబర్ 22 :** హామీలు అమలు చేయడం చేతకాదు గానీ, ప్రతిపక్షాలపైనే విమర్శలు చేయడం చేతనేతదా అని మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ మండిపడ్డారు. బీఆర్ఎస్ నేత హరీశ్‌రావుకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సవాలు విసరడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. సొల్లు లక్ష్మణ్, దున్నపోతు అని అన్నా కూడా స్పందించని వ్యక్తి.. ఇవాళ హరీశ్‌రావుకు సవాలు విసరడం సిగ్గుచేటని విమర్శించారు. రాహుల్ సంతకాన్ని ఫోర్జరీ చేసిన చామల కిరణ్‌కు మార్ రెడ్డి కూడా నీతులు చెబుతున్నారని మండిపడ్డారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో గ్యాదరి కిశోర్ మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ కేబినెట్‌లో జరిగిన విషయాలపై మాత్రమే హరీశ్‌రావు మాట్లాడారని తెలిపారు. హరీశ్‌రావు కాలి గోటికి సరిపోని వాళ్లు కూడా సవాలు విసురుతున్నారని మండిపడ్డారు. అడ్లూరి లక్ష్మణ్, చామల కిరణ్‌కుమార్ రెడ్డి ఇష్టమొచ్చినట్లుగా మాట్లాడారని అన్నారు. మంత్రి అడ్లూరిని పట్టుకుని మరో మంత్రి పొన్నం ప్రభాకర్ దున్నపోతు అన్నప్పటికీ స్పందించలేదని అన్నారు. పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలపై గుడికి వెళ్లి ప్రమాణం చేస్తావా అని సవాలు విసిరారు. గజినీ మహ్మద్‌లాగా ఐదుసార్లు పోటీ చేశాక అడ్లూరి లక్ష్మణ్ గెలిచి.. చివరకు మంత్రి అయ్యారని అన్నారు. నియోజకవర్గంలో అడ్లూరి లక్ష్మణ్‌ను సొల్లు లక్ష్మణ్ అని అంటారని.. నువ్వు చెప్పే సొల్లు మేం వినాలా అని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సోదరులకు గన్‌మెన్లను ఎందుకు ఇస్తారని ఆమె అడిగారని తెలిపారు. డెక్కన్ సిమెంట్ కమీషన్ల కోసమే గొడవంతా జరిగిందని.. దీనిపై సీఎం పిలిచి సెటిల్‌మెంట్ చేయలేదా అని నిలదీశారు. రోహిన్ రెడ్డి, కొండా సురేఖ ఓఎస్డీ సుమంత్ ఇద్దరూ కలిసి తుపాకీ పెట్టి బెదిరించారని కొండా సురేఖ కుమార్తె చెప్పారని.. ఇంతకు ఆ తుపాకీ ఎక్కడికి పోయిందని ప్రశ్నిం చారు. ఇంత చేస్తున్న మీది దండుపాళ్యం బ్యాచ్ కాకపోతే ఇంకేటని నిలదీశా రు. చామల కిరణ్ కుమార్ రెడ్డి జడ్పీటీసీగా పోటీ చేస్తే వంకాయ గుర్తుపై 100 ఓట్లు వచ్చాయని గ్యాదరి కిశోర్ కుమార్ తెలిపారు. చామల ఒక చీటర్ అని.. రాహుల్ సంతకాన్ని ఫోర్జరీ చేస్తే.. ఆయన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేశారని గుర్తుచేశారు. వీళ్లంతా ఓటీపీ ఎంపీ, ఎమ్మెల్యేలు అని.. ఒక్కసారి మాత్రమే గెలిచారని.. మళ్లీ గెలవరని పేర్కొన్నారు. ఇదంతా చూస్తుంటే ఆలీబాబా 40 మంది దొంగలు కాదు.. సీఎం .. ఆ నలుగురు దొంగల్లా అనిపిస్తున్నారని ఎద్దేవా చేశారు.

# కాలుష్యకారక పరిశ్రమలను నిలువరించాల్సిందే!



**పరిశ్రమలు పెట్టుబడుల వేటలో కాలుష్యం గురించి పాలకులు పట్టించుకోవడం లేదు. పెట్టుబడులు వస్తున్నాయని, ఉపాధి,ఉద్యోగాలు దక్కుతున్నాయని ఊదరగొడుతున్నారు. దీపావళి టపాసులకే వాయు కాలుష్యం తట్టుకోలేక పోతున్నాం. ఈక్రమంలో కాలుష్యకారక పరిశ్రమల స్థాపనలో ఆలోచన చేయాల్సి ఉంది. రాష్ట్రంలో తీరప్రాంతం, సెజ్‌లో ఏర్పాటైన ఔషధ, రసాయన పరిశ్రమలతో ఆ పరిసర ప్రాంత ప్రజలకు పీల్చే గాలి, తాగే నీరు ప్రమాదకరంగా మారాయి. ప్రాణాంతక వ్యాధులకు అవి కేంద్రంగా వున్నాయి.**

పర్యావరణ పరిరక్షణ బాధ్యతను అటు ప్రభుత్వమూ, ఇటు పరిశ్రమాధిపతులు పూర్తిగా వదిలేశారు. కోట్ల విలువైన రాయితీలు, సదుపాయాలు కల్పించి పరిశ్రమాధి పతులకు లాభాలు సమ కూర్చడం పైనే ప్రభుత్వాలు శ్రద్ధ చూపుతున్నాయి. ఆ పరిశ్రమలకు భూములిచ్చిన రైతులు, ఉపాధి కోల్పోయిన పేదలు, వృత్తిదారులను విస్మరించాయి. ఇప్పటికే ఉప్పాడ కార్మికులు సముద్రంలో కలుస్తున్న కాలుష్యాన్ని నిలిపివేయాలంటూ పాలకులను నిలదీసారు. చేపలవేట సాగడం లేదని అంటున్నారు. దీనిపై డిప్యూటి సిఎం పవన్ కళ్యాణం చొరవ తీసుకుని సమస్య పరిస్కారం కోసం ప్రయత్నిస్తున్నారు. ఇప్పుడు తాజాగా అనకాపల్లి సెజ్ ఏర్పాటుపై మత్స్యకారులు ఆందోళనకు దిగారు. ప్రభుత్వం ఉంది ప్రజల ప్రాణాలను కాపాడడానికే గానీ తీయడానికి కాదని వారు అంటున్నారు. బల్క్ డ్రగ్ పార్క్‌ను వ్యతిరేకిస్తూ మత్స్యకారులు చేపట్టిన దీక్ష 39వ రోజుకి చేరుకుంది. నిజానికి ప్రభుత్వాలు ప్రజల ప్రాణాలను కాపాడాలి అంతేగానీ తీయకూడదు. ఎన్నికలకు ముందు బల్క్ డ్రగ్ పార్క్‌తో క్యాన్సర్, పిల్లలకు వైకల్యం వస్తుందని మంత్రి అనిత చెప్పారు. ఇప్పుడేమో ఇలా చేస్తున్నారు. అనితకు ఇది న్యాయమా?. చేతకాకపోతే రాజకీయాల నుంచి తప్పుకోండి..అంటూ మత్స్యకారులు డిమాండ్ చేస్తున్న తీరును ఆలోచించాలి. మా జీవితాలు నాశనం అవుతున్నాయి. ప్రాణాలు పోయినా ఫర్వాలేదు. కానీ, బల్క్ డ్రగ్ పార్క్‌ను కట్టనివ్వం అన్న మాటకు కట్టుబడి దీక్షలు చేస్తున్నారు.

రాష్ట్రంలో లక్షల కోట్ల పెట్టుబడులతో వచ్చే పరిశ్రమల్లో వేలాది మందికి ఉపాధి కలగనుందని ప్రభుత్వం చెబుతున్న మాటలను ప్రజలు విశ్వసించడం లేదనడానికి ఇదో నిదర్శనం మాత్రమే. పైగా ఆ పరిశ్రమల ఏర్పాటు కోసం జరిగే ప్రజాభిప్రాయ సేకరణను రద్దు చేయాలన్న డిమాండ్‌పై ఏకమవడం నూతన పరిణామం. ఉపాధి పేరుతో మోసగించి కార్పొరేట్లు, పెట్టుబడిదారుల కు లబ్ధి చేకూర్చాలన్న ప్రభుత్వ పెద్దల ఆరాటానికి ప్రజా పోరాటాలు బ్రేకులు వేస్తున్నాయి. పోలీసు బలగాలతో ప్రజలను భయపెట్టేందుకు యత్నించినా చాలా ప్రాంతాల్‌ఓ తిరగబడుతున్నారు.ప్రజల ఆగ్రహం ముందు అణచివేత, నిర్బంధ చర్యలు సాగవని జన సమూహాలు పాలకులను హెచ్చరిస్తున్నాయి. బల్క్ డ్రగ్ ఒక్కటే కాదు ఎక్కడ భూ సేకరణ జరిగినా రైతులు తిరగబడుతున్నారు. పరిశ్రమలకు ఒకనాడు భూములిచ్చిన రైతులు ఇపుడు అడుక్కు తింటున్నారు. భూములిచ్చి, ఉపాధి లేక బతుకు తెరువుకు ఊరూవాడా తిరుగుతున్న రైతులు, పేదలు, మత్స్యకారులు, చేతివృత్తిదారులకు అనేక చేదు అనుభవాలున్నాయి.

తెలంగాణ, ఆంధ్రా అన్న తేడా లేకుండా పరిశ్రముల, రోడ్లు, ప్రాజెక్టులకు భూములు లాక్కోవడం వారిని వదిలివేయడం ప్రభుత్వాలకు అలవాటుగా మారింది. పోలవం బాధితులు, మల్లన్నసాగర్ బాధితులు ఇదే కోవలోకి వస్తారు. ఈ క్రమంలోనే ప్రైవేటు పరిశ్రమల ఏర్పాటుకు వ్యతిరేకంగా నిరసన రూపంలో ప్రజాభిప్రాయ సేకరణలో తెలియ జేస్తున్నారు. అనకాపల్లి జిల్లాలోని సక్కపల్లి మండలంలో బల్క్ డ్రగ్ పార్కు వద్దంటే వద్దని ప్రజలు భీష్మించుకున్నారు. అయినా ప్రభుత్వం పెడచెవిన పెడుతోంది. ప్రజలు కాలుష్య నియంత్రణ మండలి ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ సేకరణ సదస్సులో తమ అభ్యంతరం తెలిపారు. రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత ప్రాతినిధ్యం వహిస్తున్న పాయకరావుపేట నియోజకవర్గంలోని నక్కపల్లి ప్రాంతంలో ఏర్పాటు కానున్న ఈ పరిశ్రమలను ప్రజలు వ్యతిరేకిస్తుంటే, పెట్టి తీరాలని ప్రభుత్వం మొండిగా వుంది. ఆ ఆలోచన విరమించుకొనేలా ఒత్తిడి పెంచాలని నిర్వాసితులు, బాధిత మత్స్యకారులు ఆందోళనలు కొనసాగిస్తున్నారు. కొద్ది రోజుల క్రితం ఆ ప్రాంత పర్యటనకు వెళ్లిన మంత్రి వాహనం ముందు తాటిచెట్టు అడ్డంపెట్టి మరీ పోరాడారు. ప్రజాపోరాటంతో తాత్కాలికంగా పనులు నిలిపివేస్తున్నట్టు మంత్రి ప్రకటించాల్సి వచ్చింది. ఇదే క్రమంలో ఆదానీకి చెందిన గంగవరం పోర్టు ధూళి, దుమ్ముతో భరించలేని కాలుష్యంతో బాధపడుతున్న ప్రజల్లో అంబూజా సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుపై ఆగ్రహం వెల్లువెత్తింది. గాలిని, నీటిని కలుషితం చేస్తున్నా పట్టించుకోవడం మానేశాయి. చివరకు కాలుష్య నియంత్రణ మండలి, ఫ్యాక్టరీల అధికారుల తనిఖీలపై ఆంక్షలు విధించి విచ్చలవిడితనానికి అవకాశం కల్పించాయి.

విశాఖ నగర వాసుల ఆరోగ్యాలను కాలుష్యంతో దెబ్బ తీస్తున్న విశాఖపట్నం పోర్టు ట్రస్ట్, గంగవరం పోర్టును పర్యావరణ ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవడం లేదు. ఎన్టీపిసి కాలుష్యంతో మూల స్వయంవరం, సోమినాయుడుపాలెం ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారు. పరవాడ ఫార్మా సిటీకి అనుకొనివున్న గ్రామాలు వాయు కాలుష్యంతో తల్లడిల్లుతున్నాయి. పరిశ్రమలు వ్యర్థ రసాయన జలాలను శుద్ధి చేయకుండా చెరువుల్లోకి విడిచిపెడుతున్నా యి. ర్యాంకీ యాజమాన్యానికి కాలుష్య నియంత్రణ అధికారులు నోటీసులు జారీ చేసినా? చర్యలేమీ తీసుకోలేదు. ముత్యాలమ్మపాలెం ఉప్పుటేరు కాలుష్యమయమైంది. అచ్యుతాపురం సెజ్ లోని వ్యర్థాలను శుద్ధి చేయకుండా పూడిమడక వాగులోకి వదిలేయడంతో చేపలు చనిపోయి మత్స్యకారులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. విచారణలో వ్యర్థాలను శుద్ధి చేయడంలేదని తేలడంతో నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకున్నారు. ప్రజలకు హానికరంగా నిబంధనలు సవరించి కార్పొరేట్లకు ప్రయోజనం చేకూర్చడానికి సిద్ధపడింది. ప్రజల ఆరోగ్యాలు దెబ్బ తినకుండా వుండాలంటే పర్యావరణ ప్రమాణాలను పరిశ్రమలు పాటించేలా నిబంధనలు కఠినతరం చేయాలి. అలాగే కాలుష్యకారక పరిశ్రమలతో పర్యావరణాన్ని దెబ్బతీసే పరిశ్రమలను దూరం పెట్టడమే మంచిది.

# భారత్‌పై సుంకాలు తగ్గించే యోచన

- ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై అమెరికా ఆసక్తి
- టారిఫ్‌లు 15-16శాతానికి తగ్గే ఛాన్స్..

**వాషింగ్టన్, అక్టోబర్ 22 :** భారత్-అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం అతిత్వరలో ఖరారయ్యే సంకేతాలు కన్పిస్తున్నాయి. ఈ ట్రేడ్ డీల్‌తో భారత్‌పై ట్రంప్ టారిఫ్‌లు భారీగా దిగి రానున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం 50శాతం ఉన్న టారిఫ్‌లు.. 15-16 శాతానికి తగ్గే అవకాశం ఉందట. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ ఆంగ్ల మీడియా కథనం వెల్లడించింది. అటు కేంద్ర ప్రధాన ఆర్థిక సలహాదారు వి.అనంత నాగేశ్వరన్ కూడా వాణిజ్య ఒప్పందం ఖరారుపై విశ్వాసం వ్యక్తంచేశారు. "ట్రేడ్ డీల్‌కు సంబంధించి నా వద్ద ఎలాంటి ఇన్‌సైడర్ సమాచారం లేదు. కాకపోతే రాబోయే రెండు నెలలు లేదా అంతకంటే ముందే ఇరుదేశాలు సమస్యలను పరిష్కరిం చుకొని ఒప్పందంపై ఏకాభిప్రాయానికి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు. డీల్ కుదిరిన వెంటనే టారిఫ్‌లు తగ్గే అవకాశం ఉంది. మొదట అదనంగా విధించిన 25శాతం టారిఫ్‌లు ఉపసంహరించుకోవచ్చు. ఆ తర్వాత ప్రతీకార సుంకాలు కూడా 25 శాతం నుంచి 10-15 శాతానికి దిగి వచ్చే సంకేతాలు కన్పిస్తున్నాయి" అని కోల్‌కతాలో జరిగిన ఓ కార్యక్రమంలో నాగేశ్వరన్ అభిప్రాయపడ్డారు. నవంబరు 30 తర్వాత ఈ టారిఫ్‌లు ఉండకపోవచ్చని ఆయన ఇటీవల అంచనా వేసిన సంగతి తెలిసిందే.



### రష్యా నుంచి చమురు దిగుమతులు తగ్గొచ్చా..?

ఈ ఏడాది ఏప్రిల్‌లో ఇతర దేశాలతో పాటు భారత్‌పై ట్రంప్ 25శాతం ప్రతీకార సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత రష్యా చమురును కొనుగోలు చేస్తోందన్న కారణంతో అదనంగా మరో 25శాతం టారిఫ్‌లు వేశారు. దీంతో మొత్తంగా ప్రస్తుతం భారత్ నుంచి అమెరికాకు దిగుమతయ్యే వస్తువులపై 50శాతం సుంకాలు అమలవుతున్నాయి. ఈ టారిఫ్‌ల తగ్గింపు కోసం ఇరుదేశాల మధ్య సుదీర్ఘంగా చర్చలు జరుగుతున్నాయి. అయితే.. వ్యవసాయ ఉత్పత్తులు, ఇంధన కొనుగోళ్ల అంశాలు ఇందులో కీలకంగా మారాయి. తమ వ్యవసాయ ఉత్పత్తులకు భారత్ తలుపులు బార్లా తెరవాలని ట్రంప్ పట్టుబడుతున్నారు. ఇందుకు న్యూదిల్లీ ససేమిరా అనడంతో చర్చలు ఎటూ తేలట్లేదు. మరోవైపు, రష్యా నుంచి చమురు కొనుగోళ్లు కొనసాగించడం పైనా అమెరికా అధ్యక్షుడు ఆగ్రహంగా ఉన్నారు. అయితే, ఇటీవల జరిగిన చర్చల్లో ఈ అంశాలపై పరస్పర అంగీకారానికి వచ్చినట్లు తెలుస్తోంది. రష్యా నుంచి దిగుమతులు క్రమంగా తగ్గించేందుకు భారత్ అంగీకరించే అవకాశం ఉన్నట్లు సదరు విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి.
ప్రస్తుతం భారత్ ముడిచమురు దిగుమతుల్లో రష్యా వాటా 34శాతంగా ఉంది. అమెరికా వాటా దాదాపు 10శాతంగా ఉంది. ఇక, అమెరికా మొక్కజొన్న, సోయామీల్‌ను కూడా భారత మార్కెట్లోకి అనుమతించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే వాణిజ్య యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో అమెరికా నుంచి మొక్కజొన్న దిగుమతులను చైనా తగ్గించుకుంది. దీంతో ప్రత్యామ్నాయ మార్కెట్ల వైపు అగ్రరాజ్యం చూస్తోంది. ఈ నేపథ్యంలో భారత్ ఆ దిగుమతులను పెంచే అవకాశం ఉన్నట్లు సమాచారం. అయితే మొక్కజొన్నపై 15శాతం దిగుమతి సుంకం కొనసాగనున్నట్లు తెలుస్తోంది.

# నేను ఎవరికీ జవాబు చెప్పనక్కర్లేదు

### కిరణ్ మజుందార్ షా పోస్ట్ వైరల్



**బెంగళూరు :** భారత సిలికాన్ వ్యాలీగా పేరొందిన బెంగళూరులో రోడ్ల దుస్థితి, చెత్తపై బయోకాన్ సీఎండీ కిరణ్ మజుందార్ షా ఇటీవల చేసిన పోస్టులు తీవ్ర చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. ఆమె తీరుపై రాష్ట్ర ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేయగా.. నెట్టింట పెద్దఎత్తున విమర్శలు వచ్చాయి. ఆమె నిజమైన కన్నడవాసి కాదంటూ పలువురు ట్రోల్ చేశారు. ఈ పరిణామాల వేళ తాజాగా ఆమె చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది. తాను ఎవరికీ సమాధానం చెప్పాల్సిన అవసరం లేదంటూ కిరణ్ మజుందార్ షా గట్టి కౌంటర్ ఇచ్చారు. "నేను ఈ నగరంలోనే (బెంగళూరు) జన్మించాను. ఏడు దశాబ్దాలుగా నా నగరాన్ని, నా కన్నడ సంస్కృతిని ప్రేమిస్తున్నాను. ఈ అద్భుతమైన భాషను చదవడం, రాయడం, మాట్లాడటం వచ్చు. కర్ణాటకపై నా విధేయతను ప్రశ్నించే ఎవరికైనా నేను సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని అనుకుంటున్నా. నేను కన్నడిగను అని చెప్పడానికి గర్వపడుతున్నా" అని కిరణ్ మజుందార్ షా పోస్ట్ చేశారు. ఇక, బెంగళూరు రోడ్లకు మరమ్మతులు చేసేందుకు కిరణ్ మజుందార్ షా నిధులు ఆఫర్ చేసినట్లు వచ్చిన వార్తలను ఆమె కొట్టిపారేశారు. గత కొంతకాలంగా బెంగళూరు రోడ్ల పరిస్థితిపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో బయోకాన్ పార్క్‌కు వచ్చిన ఓ విదేశీ విజిటర్.. నగరంలోని రోడ్లు, చెత్తపై చేసిన వ్యాఖ్యలతో తాను ఇబ్బందిపడ్డానని కిరణ్ మజుందార్ షా ఓ పోస్టులో వెల్లడించారు. ఇది కాస్తా వైరల్‌గా మారింది. దీనిపై కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ వ్యంగ్యంగా బదులిచ్చారు. ఆమె రోడ్లను అభివృద్ధి చేయాలనుకుంటే చేయొచ్చన్నారు. అందుకోసం నిధులు కూడా ఇస్తామన్నారు. వ్యక్తిగత అజెండాతోనే ఆమె ఈ విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే ఆమెపై ట్రోల్స్ వచ్చాయి. అయితే, ఈ వివాదం వేళ కిరణ్ మజుందార్ షా మంగళవారం కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌తో భేటీ అవడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# సృష్టి ఫెర్టిలిటీ కేసులో స్పీడ్ పెంచిన ఈడీ




**హైదరాబాద్, అక్టోబర్ 22 :** రాష్ట్రంలో ఒక్కసారిగా సంచలనం రేకెత్తించిన సృష్టి ఫెర్టిలిటీ కేసుల్లో ఈడీ అధికారులు స్పీడ్ పెంచారు. ఇప్పటికే చంచల్‌గూడ మహిళా జైల్లో రిమాండ్‌లో ఉన్న నిందితులు డాక్టర్ నమ్రత, కల్యాణి, సంతోష్, నందినిని ఈడీ అధికారులు విచారిస్తున్నారు. అలాగేఈ కేసులో ప్రధాన నిందితుడు డాక్టర్ నమ్రత కుమారుడు జయంత్‌కృష్ణను సైతం ఈడీ అధికారులు అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. ఈ వ్యవహారంలో భారీ ఎత్తున మనీలాండరింగ్ జరిగినట్లు ఈడీ అధికారులు అనుమానిస్తున్నారు. గతంలో సృష్టి ఫెర్టిలిటీకి సంబంధించిన వ్యవహారంలో మొత్తం తొమ్మిది ప్రాంతాల్లో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. రాజస్థాన్‌కు చెందిన దంపతులు సికింద్రాబాద్ నార్త్ జోన్‌లోని గోపాలపురం పోలీసులను ఆశ్రయించి.. సృష్టి ఫెర్టిలిటీ ఆసుపత్రి వైద్యురాలి డాక్టర్ నమత్రపై ఫిర్యాదు చేశారు. ఈ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులకు సృష్టి ఫెర్టిలిటీ ఆసుపత్రి చేస్తున్న మోసాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వచ్చాయి. వారి వద్ద నుంచి రూ. 20 నుంచి 40 లక్షల వరకు నగదును డాక్టర్ నమత్రా వసూలు చేసినట్లు గుర్తించారు. ఇక అబార్షన్ కోసం వచ్చే మహిళలకు నగదు ఆశ చూపి.. వారి వద్ద నుంచి సైతం పిల్లలను కొనుగోలు చేసినట్లు సమాచారం. మొత్తం 86 మంది పిల్లలను విక్రయించడం ద్వారా.. రూ. 50 కోట్ల నగదు డాక్టర్ నమత్రా సంపాదించినట్లు తెలుస్తుంది. ఈ మొత్తం నగదును హవాలా రూపంలో సేకరించింది. వీటితో భారీగా ఆస్తులు కొనుగోలు చేయడమే కాకుండా.. విదేశాలకు సైతం పెద్ద ఎత్తున హవాలా రూపంలో నగదు పంపినట్లు ఈడీ అధికారులు గుర్తించారు.ఆ క్రమంలో పెద్ద మొత్తంలో నగదు చేతులు మారినట్లు వ్యవహారం బహిర్గమైంది. దీంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు రంగంలోకి దిగారు. ఈ సోదాల్లో భాగంగా హైదరాబాద్‌లో ఐదు చోట్ల, విజయవాడ, విశాఖపట్నంలో రెండు చోట్ల సోదాలు చేపట్టారు. ఈ సందర్భంగా పలు బ్యాంక్ అకౌంట్లతో పాటు సృష్టి రికార్డులను సైతం స్వాధీనం చేసుకున్నారు. పిల్లలు లేని జంటలను లక్ష్యంగా చేసుకుని డాక్టర్ నమత్రా వ్యవహారాలు నడిపినట్లు ఈడీ అధికారులు గుర్తించారు.

## చర్లపల్లి-దనపూర్‌ల మధ్య ప్రత్యేక రైళ్లు

**హైదరాబాద్, అక్టోబర్ 22 :** పండగల సందర్భంలో చర్లపల్లి-దనపూర్‌ల మధ్య ప్రత్యేక రైళ్లను నడపడానికి ఏర్పాట్లు చేసినట్టు దక్షిణ మధ్య రైల్వే అధికారులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. అక్టోబరు 23, 28తేదీల్లో చర్లపల్లి- దనపూర్(07049)రైళ్లు, 24,29 తేదీల్లో దనపూర్-చర్లపల్లి (07092) రైళ్లు, 26న చర్లపల్లి- దనపూర్ (07049), 27న దనపూర్-చర్లపల్లి (07050)ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్టు అధికారులు వివరించారు. ఈ ప్రత్యేక రైళ్లు వచ్చి వెళ్లేప్పుడు కాజీపేట, పెద్దపల్లి, రామగుండం, మంచిర్యాల, బెల్లంపల్లి, సిర్పూర్ కాగజ్‌నగర్, బల్లార్షా, నాగ్‌పూర్, ఇటార్సీ, జబల్‌పూర్, కట్ని, మైహర్, సత్నా, ప్రయాగ్‌రాజ్ చౌకి, పండిట్. దీన్ దయాళ్ ఉపాధ్యాయ జంక్షన్, బక్సార్, అరా స్టేషన్‌లలో ఆగుతాయని పేర్కొన్నారు.

## తాగిన మైకంలో తండ్రిని కడతేర్చిన కొడుకు

**హైదరాబాద్, అక్టోబర్ 22 :** తాగిన మైకంలో కన్నతండ్రిని అతిదారుణంగా హత్య చేసిన ఘటన మేడ్చల్‌లో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. సిద్దిపేట జిల్లా ములుగు మండలం అచయిపల్లి గ్రామానికి చెందిన నిజాముద్దీన్.. తన కుమారుడు షేక్ సాతక్‌తోపాటు అతడి స్నేహితుడితో కలిసి మంగళవారం రాత్రి మద్యం సేవించారు. అనంతరం ఆ మద్యం మత్తులో తండ్రి కొడుకుల మధ్య మాటమాట పెరిగింది. దీంతో వారిద్దరు ఘర్షణకు దిగారు. పక్కనే ఉన్న బండరాయి తీసుకుని.. కన్నతండ్రిపై దాడి చేశాడు. ఈ ఘటనలో తండ్రి నిజాముద్దీన్ అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటనపై పోలీసులకు స్థానికులు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని నిందితుడు షేక్ సాతక్‌తోపాటు అతడి స్నేహితుడిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇక నిజాముద్దీన్ మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుని.. పోస్ట్‌మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న నిజాముద్దీన్ కుటుంబ సభ్యులు.. ఆసుపత్రికి చేరుకున్నారు.



## గోండు బెబ్బులి కుమ్రం : కేటీఆర్

**హైదరాబాద్, అక్టోబర్ 22 :** ఆదివాసీ యోధుడు.. తిరుగుబాటు వీరుడు.. గోండు బెబ్బులి కుమ్రం (కొమురం) భీమ్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘన నివాళులర్పించారు. బీఆర్ఎస్ హయాంలో, కేసీఆర్ నేతృత్వంలో కుమ్రం భీమ్ ఇచ్చిన జల్, జంగల్, జమీన్ నినాదమే స్ఫూర్తిగా పాలన అందించామని గుర్తుచేశారు. వారి ఆశయాల సాధన దిశగా పయనించామని తెలిపారు. ఎస్టీ గురుకులాలు, కాలేజీల సంఖ్య పెంచడం, అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ అందించడం, సీఎంఎస్టీ ఈఐ స్కీం ద్వారా గిరిజన బిడ్డలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడం.. కుమ్రం భీమ్ స్ఫూర్తిగా ఇలా ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ హయాంలో ఆసిఫాబాద్ జిల్లాకు కుమ్రం భీమ్ పేరు పెట్టుకున్నందుకు, జోడేఘాట్‌లో సుందరమైన స్మృతి వనాన్ని ఏర్పాటు చేసినందుకు, హైదరాబాద్ మహానగరంలో కుమ్రం భీమ్ పేరిట ఆదివాసీ భవనాన్ని నిర్మించినందుకు గర్విస్తున్నామన్నారు. అస్తిత్వ పోరాటాలకు ప్రతీకగా నిలిచిన కుమ్రం భీమ్‌కు జోహార్లు తెలిపారు.

## రౌడీషీటర్ వేధింపులతో యువతి ఆత్మహత్య



**ఖమ్మం, అక్టోబర్ 22 :** తన కోరిక తీర్చాలని కొంతకాలంగా వెంటపడటమే కాకుండా.. రెచ్చిపోయి బలవంతం చేయ బోవడంతో మనస్తాపం చెందిన ఆమె ఆత్మహత్యకు పాల్పడింది. వివరాల్లోకి వెళ్తే.. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం వి.వెంకటాయపాలెం పంచాయతీ జగ్యా తండాకు చెందని బోడ సుశీల(28)పై ఆమె ఇంటి ఎదురుగా ఉండే రౌడీ షీటర్ ధరావత్ వినయ్ కొంతకాలంగా కన్నేశాడు. ఆమెను తరచూ వేధింపులకు గురిచేసేవాడు. ఈ క్రమంలో పత్తి తీసేందుకు సుశీల మరో మహిళతో కలిసి సోమవారం కొణిజర్ల మండలం అమ్మపాలెం వెళ్లింది. అక్కడ సుశీలను గమనించిన రౌడీషీటర్ ధరావత్ వినయ్ ఆమె దగ్గరకు వెళ్లాడు. తన కోరిక తీర్చాలని వేధిం పులకు దిగాడు. సుశీల ప్రతిఘటించడంతో ఆమెపై దాడికి పాల్పడి అక్కడి నుంచి వెళ్లిపోయాడు. దీంతో మనస్తాపం చెందిన సుశీల ఇంటికి వచ్చిన తర్వాత ఉరేసుకుంది. విన య్ వేధింపుల వల్లే తన భార్య ఆత్మహత్య చేసుకుందని సుశీల భర్త శివకుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉంటే సుశీల మృతిపై ఆమె బంధువులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సుశీల ఒంటిపై గాయాలు ఉన్నాయని, శవపరీ క్షలో వాటిని పరిగణనలోకి తీసుకోలేదని, ఉరేసుకుని మర ణించిందని మాత్రమే వైద్యులు చెబుతున్నారని ఆరోపించారు. ఈ కేసును పక్కదారి పట్టిస్తున్నారని ఆందోళనకు దిగారు.



## మనస్తాపంతో భార్య, బాధతో భర్త ఆత్మహత్య

### ప్రేమించి పెళ్లి చేసుకున్న కొద్దిరోజులకే విషాదం

**హైదరాబాద్, అక్టోబర్ 22 :** ఆరేళ్లుగా ప్రేమించి పెద్దలను ఒప్పించి మరీ పెళ్లి చేసుకున్నారు. కానీ చిన్న చిన్న విషయా లకే మనస్తాపానికి గురై ఇద్దరు ఆత్మహత్యకు పాల్పడ్డారు. దసరా రోజు భర్త తిట్టాడనే మనస్తాపంతో పెళ్లయిన వారం రోజులకే క్షణికావేశంలో భార్య బలవన్మరణానికి పాల్పడిం ది. తన వల్లే తన అర్ధాంగి చనిపోయిందనే మనస్తాపంతో దీపావళి నాడు భర్త కూడా తనువు చాలించాడు. అలా సక్సెస్ అయ్యిందనుకున్న వారి లవ్‌స్టోరీ.. పెళ్లయిన నెల లోపే విషాదాంతంగా మారింది. వివరాల్లోకి వెళ్తే.. జగిత్యా ల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎర్దండి గ్రామంలోని వడ్డెర కాలనీలో ఎదురెదురు ఇండ్లలో ఉండే సంతోష్, గంగోత్రి ఆరేళ్లుగా ప్రేమించుకున్నారు. తమ ప్రేమను పెద్దలకు చెప్పి ఒప్పించి సెప్టెంబర్ 26న పెళ్లి కూడా చేసుకున్నారు. దసరా పండుగ కావడంతో ఈ నెల 2వ తేదీ న దంపతులిద్దరూ గంగోత్రి ఇంటికి వెళ్లారు. అక్కడ మాంసం కూరలో కారం ఎక్కువైందని గంగోత్రిని సంతోష్ మందలించాడు. దీంతో మనస్తాపం చెందిన గంగోత్రి.. అదే రోజు రాత్రి అత్తారింటికి వెళ్లాక దూలానికి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ప్రేమించి పెళ్లిచేసుకున్న అమ్మాయి తన కారణంగానే తనువు చాలించిందని సంతోష్ తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. మనసు బాగోలేకపోవడం తో దీపావళి పండక్కి ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నివాసం ఉండే తన అక్క దగ్గరకు వెళ్లాడు. అక్కడే మంగళవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకున్నాడు. ఇలా భార్యాభర్తలిద్దరూ కూడా నెలలోపే మరణించడంతో ఆ గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది.



## భీమదేవరపల్లిలో మెగా వైద్య శిబిరం

- ఉచిత శిబిరాలతో పేదలకు వైద్యం
- రెడ్ క్రాస్ హనుమకొండ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్

**భీమదేవరపల్లి, రాజముద్ర న్యూస్:** ఉచిత వైద్య శిబిరాలతో గ్రామీణ ప్రాంత పేదలకు ఉచిత వైద్యం అందజేయడమే లక్ష్యమని జిల్లా కాంగ్రెస్ నాయకులు, ఇండియన్ రెడ్ క్రాస్ హనుమకొండ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్ అన్నారు. భీమదేవరపల్లి మండల కేంద్రం గ్రామపంచాయతీ ఆవరణ లో బుధవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పెద్ది వెంకటనారాయణ గౌడ్ మట్లాడుతూ ఉచిత వైద్య శిబిరంలో ఎక్కువ మంది పేద ప్రజలు చికిత్స పొందాలన్నారు. ఉచిత వైద్య శిబిరంలో 200 మందికి షుగర్, బీపీ,పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముల్కనూర్ ఎస్సై రాజు రావడం జరిగింది. వైద్య శిబిరం అనంతరం రెడ్ క్రాస్ వైస్ చైర్మన్, వైద్య సిబ్బందిని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువతో సత్కరించారు. భీమదేవరపల్లి లో రెడ్ క్రాస్ హనుమకొండ వారు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.



## నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరీ నిర్మించాలి : పిడిఎస్‌యు

**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థి సంఘం పి డి ఎస్ యు (ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి యూనియన్) సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా పిడిఎస్‌యు నాయకులు మాట్లాడుతూ, కళాశాలకు చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని, ఖాళీగా ఉన్న ఫిజిక్స్ (భౌతికశాస్త్రం) ఉపాధ్యాయ పోస్టును వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై పాలేరు శాసనసభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెంటనే దృష్టి సారించాలని కోరారు. ఖమ్మం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయానికే పరిమితమై, విద్యార్థుల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గోకినపల్లి మస్తాన్ మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా పెండింగ్‌లో ఉన్న ఉపకారవేతనాలు (స్కాలర్‌షిప్‌లు), బోధనా రుసుములు (ఫీజు రీయింబర్స్‌మెంట్) విడుదల చేయకుండా విద్యార్థులను ఇబ్బంది పెడుతుందని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం సరిగా పెట్టడం లేదని, ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు ధ్రువపత్రాలు (సర్టిఫికెట్లు) ఇవ్వకుండా వేధిస్తున్న సమస్యను పరిష్కరించాలని కోరారు. శాసనసభ్యులకు అధిక జీతాలు ఇస్తున్న ప్రభుత్వం, విద్యార్థులకు రావాల్సిన ఉపకారవేతనాలను పక్కదారి పట్టిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించకుంటే, పి డి ఎస్ యు ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి డిఎస్‌యు నాయకులు అజయ్, శ్రీకాంత్, గోపీనాథ్, మనోహర్ పాల్గొన్నారు.



## రెవెన్యూ సదస్సులో భూభారతి ద్వారా వచ్చిన దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిశీలించాలి

### ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ కుమార్

**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** జిల్లాలో భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన దరఖాస్తులను అన్ని నమూనాలో పరిశీలించి పూర్తి చేయాల నీ ప్రిన్సిపాల్ సెక్రటరీ లోకేష్ కుమార్ అదనపు కల్లెక్టర్లకు ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ నుండి జిల్లా అదనపు కల్లెక్టర్లకు వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్సులో అయన మాట్లాడుతూ జిల్లా లో రెవెన్యూ సదస్సుల ద్వార వచ్చిన, భూ భారతి ద్వార వచ్చిన దరకాస్తులను పూర్తి స్తాయి లో పరిశీలించి ఆన్ లైన్ లో డేటా ఎంట్రి చేయాలనీ, గ్రామాలవారిగా రైతుల నుండి తీసుకున్న ప్రతి దరకాస్తులకు సంబంధించి సాధా బైనామా, ఆర్ఓఆర్ సమస్యలు, పట్టాలో కరెక్షన్స్ వంటి వివిధ సమస్యల పై దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పూర్తి అయ్యే విధంగా చూడాలని ఆదేశించారు. భూ భారతి రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన పెండింగ్ దరఖాస్తులను పరిష్కారంకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రెవెన్యూ సదస్సులు, భూభారతిలో వచ్చిన అప్లికేషన్లను త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్సు లో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, ఆర్ డి ఓవాసు చంద్ర, సెక్షన్ సూపెరెడెంట్ లు దీపక్, మున్నీర్ , ఇ డి ఏం మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## యూకేకు వెళ్లే విద్యార్థులకు చేదు వార్త

### ఇకపై ఏటా ట్యూషన్ ఫీజుల పెంపు

**యూకే :** ఉన్నత చదువుల కోసం యూకే వెళ్లాలనుకొనే విద్యార్థులకు చేదు వార్త. 2026 విద్యా సంవత్సరం నుంచి ఇంగ్లాండ్‌లోని యూనివర్సిటీలు ఏటా తమ ట్యూషన్ ఫీజులను పెంచనున్నాయి. ద్రవ్యోల్బణానికి అనుగుణంగా ఈ పెంపు ఉంటుందని యూకే ప్రభుత్వం వెల్లడించింది. విశ్వవిద్యాలయాలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికే ఈ నిర్ణయం తీసుకున్నట్లు యూకే విద్యాశాఖ మంత్రి బ్రిడ్జెట్ ఫిలిప్సన్ తెలిపారు. ఈ మేరకు అక్కడి పార్లమెంట్ సమావేశాల్లో మాట్లాడుతూ బ్రిడ్జెట్ ఈ విషయాన్ని వెల్లడించారు. అయితే పూర్తిస్థాయి ఫీజుల వసూలుపై కొన్ని షరతులు వర్తిస్తాయని ఆమె తెలిపారు. నాణ్యమైన బోధనా వ్యవస్థ, విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించే యూనివర్సిటీలు గరిష్ఠ ఫీజులు వసూలు చేయొచ్చని పేర్కొన్నారు. తాజా నిర్ణయంతో యూనివర్సిటీల్లో విద్యా ప్రమాణాలు పెరుగుతాయని, నైపుణ్యాలు తమ ఆర్థిక వ్యవస్థకు ఉపయోగపడతాయని ఆమె అభిప్రాయపడ్డారు. ఎనిమిదేళ్ల తర్వాత ఈ ఏడాది సెప్టెంబరులో ఇంగ్లాండ్ యూనివర్సిటీలు తమ ట్యూషన్ ఫీజులను పెంచాయి. ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఈ ఫీజు 9,535 పౌండ్లుగా ఉంది. ద్రవ్యోల్బణం ఆధారంగా వచ్చే ఏడాది ఫీజు పెంపు ఉంటుంది. అది ఎంతనేది ఇప్పుడే స్పష్టంగా చెప్పలేం. 2026లోనూ ద్రవ్యోల్బణం ఇప్పటిలాగే ఉంటే గనుక.. ఫీజులు దాదాపు 400 పౌండ్లు పెరిగి 9,900 పౌండ్లు దాటే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. గత కొంతకాలంగా ఇంగ్లాండ్‌లోని విశ్వవిద్యాల యాలు ఆర్థిక అస్థిరతలను ఎదుర్కొంటున్నాయి. ఖర్చు నియంత్రణలో భాగంగా గతేడాది ఈ యూనివర్సిటీల్లో దాదాపు 12వేల వరకు ఉద్యోగాల్లో కోతలు విధించారు. ఈ పరిణామాల నేపథ్యంలో తాజా నిర్ణయం తమకు ఎంతో ఊరట నిస్తుందని యూనివర్సిటీ యూకే యూనియన్ వెల్లడించింది.

# వేప చెట్లకు ఏమైంది..?

- ఎండిపోతున్న కొమ్మలు, ఆకులు
- ఫామాప్సిస్ శిలీంద్రం ద్వారా వ్యాప్తి
- ఉదయం వేప పుల్ల వేయడానికి భయపడుతున్న ప్రజలు
- ఎక్కువ నీరు పోస్తే నివారించవచ్చు



**భీమదేవరపల్లి, రాజముద్ర న్యూస్ :** భీమదేవరపల్లి మండలం లోని గ్రామాల్లో వేప చెట్లు ఫంగస్ (శిలీంద్రం) భారిన పడి ఎండిపోతు న్నాయి. అసలు వేప చెట్లు ఎందుకు ఇలా ఎండిపోతున్నాయో తెలియని పరిస్థితి నెలకొంది.

**ఆరోగ్య సంజీవని:**

వేపను ఆరోగ్య సంజీవనిగా భావిస్తారు. బహుళ ప్రయోజనాల చెట్టుగా మొదటి నుంచి గుర్తింపు ఉంది. ఔషధాల తయారీలో వేపది పెద్దన్న పాత్ర. అమ్మ లాంటి ఈ వేప వృక్షాలే ఇప్పుడు తిరిగి తెగుళ్ల భారిన పడుతున్నాయి. వేప చెట్టుకు సాధారణంగా రోగాలు, తెగుళ్లు దరిచేరవనేది ఒక అభిప్రాయం ఉంది.



**డై బ్యాక్ డిసీజ్ :**

అయితే ఇటీవల వేప చెట్టుకు తెగుళ్లు ఏర్పడడంతో ఆకులు, కొమ్మలు ఎండిపోవడం, కొన్ని చోట్ల గోధుమ వర్ణంలోకి మారడం కనిపిస్తోంది. ఇలా తెగుళ్లు సోకి మూడు నెలల్లోనే వేప చెట్టు నిర్జీవంగా తయారవుతోంది. వృక్షశాస్త్ర విభాగం అధ్యాపకులు గుడికందుల శ్రీకాంత్ ని సంప్రదించగా వివరణ ఇవ్వడం జరిగింది. ఫామాప్సిస్ అజాడిరక్టా అనే ఫంగస్ (శిలీంధ్రం) తో వేప చెట్లు ఎండిపోతున్నాయి. ఈ జబ్బు వచ్చాక చెట్టు ఆకులు, చిగుళ్లు, కొమ్మల నుంచి ఎండిపోయినట్టుగా ముదురు ఇటుక రంగులో ఉంటూ కిందకు పాకుతుంది. అందుకే దీన్ని డై బ్యాక్ డిసీజ్ అని పిలుస్తారు. ఇది వర్షాకాలం ప్రారంభంలో పెరుగుతుంది. ఆగస్టులో పెరిగి అక్టోబర్, నవంబర్ లో బాగా ఎక్కువ అవుతుంది. ఎండలు ప్రారంభం అయ్యాక తగ్గుతుంది. ఒక చెట్టు నుంచి ఇంకో చెట్టుకు ఇది గాలి ద్వారా వ్యాపిస్తుంది. శిలీంధ్ర రేణువులు గాలి ద్వారా వ్యాపిస్తాయి. అలాగే ఒక చెట్టు పై వాలిన కీటకాలు మరో చెట్టుపై వాలినా వస్తుంది. వర్షం నీరు ఒక చెట్టు నుంచి జారి మరో చెట్టపై పడినప్పుడు కూడా వస్తుంది. చెట్టు పెద్దదా చిన్నదా, వయసు ఎంత అనే దాంతో నిమిత్తం లేకుండా వ్యాపిస్తుండడం తో ప్రస్తుతం మండలంలోని గ్రామాల్లో ఎక్కడ చూసినా వేప చెట్లు ఎండిపోయి కన్పిస్తున్నాయి.

**నివారణ:**

మోనో క్రోటోఫాస్, బావిస్టీన్ అనే పంగిసైడ్ కూడా వాడవచ్చు. చిన్న చెట్లు అయితే జబ్బు వచ్చినంత మేర కొమ్మలు కత్తిరించి కాల్చేయాలి. అలాగే జబ్బు వచ్చిన చెట్లకు వీలైనన్ని నీళ్లు ఇవ్వాలి. ఎక్కువ నీరు పెడితే తొందరగా కోలుకుంటుంది. చెట్టు ఎండిపోయింది అని కొట్టేయకూడదు అని తెలిపారు.

## నందివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించినజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి, రాజముద్ర న్యూస్:** తాడ్వాయి మండలం నందివాడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 10 వ తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత అయ్యేలా సన్నద్ధం చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. అదేవిధంగా పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచేలా చూడాలని, ప్రత్యేక తరగతులు నిర్వహించి చదువులో వెనుకబడిన వారిని గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని అన్నారు .10 వ తరగతిలో ఎంత మంది విద్యార్థులు చదువుతున్నారని సిలబస్ ఎంత వరకు పూర్తయిందని , తదితర ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. 10 వ తరగతి విద్యార్థుల చేత బోర్డు పై ఉన్న పదాలను చదివించారు. విద్యార్థులు అందరూ వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలని 100% ఉత్తీర్ణత సాధించాలని, జిల్లాకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. అనంతరం ఎం.డి.ఎం (మధ్యాహ్న భోజనం) ను పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలనీ, నాణ్యత ప్రమాణాలు



పాటించి మంచి ఆహారం అందించాలని, వంట చేసేటప్పుడు,వడ్డించేటప్పుడు శుభ్రత పాటించాలని అన్నారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, అదే విధంగా స్లాబ్ పై పేరుకుపోయిన చెత్త ను ఎప్పటికప్పుడు శానిటేషన్ వర్కర్స్ చే ,శుభ్రం చేయించాలని పేర్కొన్నారు కలెక్టర్ వెంట డి.ఇ.వో.రాజు, ఎం.ఇ.వో.రామస్వామి, ఎమ్మార్వో శ్వేత ,ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీ , ఎంపీ ఓ సవిత రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కంటి స్క్రీనింగ్ చేయడానికి ముందుకు వచ్చిన శంకర్ నేత్రాలయం

- ఆయా మండలాల్లో ఎంపీడీఓలు, మెడికల్ ఆఫీసర్లు క్యాంపులు ఏర్పాటు చేయాలి
- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** జిల్లాలో ప్రజలకు కంటి వ్యాధి, కంటి పొరలకు సంబంధించి కంటి స్క్రీనింగ్ చేయడానికి శంకర్ నేత్రాలయము హైదరాబాద్ వారు ముందుకొచ్చారని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. బుధవారం వీడియో కాన్ఫరెన్సు హాలు నుండి జూమ్ సమావేశం ద్వారా మాట్లాడుతూ... జిల్లా లో అన్ని మండలాలో ఏం పి డి ఓ లు, మెడికల్ అధికారులు కలిసి మెడికల్ క్యాంపు నిర్వహణకు చర్యలు చేపట్టాలని సూచించారు. క్యాంపు నిర్వహణకు లొకేషన్ గుర్తించడం, కంటి చూపు తక్కువ ఉన్న వారిని, కంటి వ్యాధితో బాధ పడుతున్న వారిని క్యాంపు కు తీసుకురావడం, క్యాంపు నందు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయడము పై పలు సూచనలు చేశారు. పి ఎచ్ సి లలో మ-రమ్మత్తు పనులు పూర్తి అయ్యాయా, పెండింగ్ ఏమైనా ఉన్నాయని పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే లబ్దిదారులకు ఉపాది హామీ




పథకం క్రింద 90 రోజులు పని దినాలు కల్పించాలని, ఎస్ బి ఎం క్రింద ఒక మరుగు దొడ్డి మంజూరు చేయాలనీ అధికారులకు ఆదేశించారు. బ్యాంకుల ద్వార ఒక లక్ష రూపాయలు ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు అప్పుగా ఇప్పించాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సుదీర్, డిఆర్‌డిఓ శ్రీనివాస్, డిఏంఅండ్‌ఎచ్ఓ పవిత్ర, ఏంపిడిఓలు, ఏపిఓలు, ఎపిఎంలు, మెడికల్ ఆఫీసర్స్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మ్యూజియంలో రూ.895కోట్ల నగలు చోరీ

### పింక్ పాంథర్స్ గ్యాంగ్ పనేనా?

**పారిస్:** ఫ్రాన్స్‌లో ప్రఖ్యాత లౌవ్రే మ్యూజియంలో చోరీ ఘటన యావత్ ప్రపంచాన్ని షాక్‌కు గురిచేసింది. అత్యంత భద్రత కలిగిన ఈ మ్యూజియంలోకి చొరబడిన దుండగులు కేవలం నిమిషాల వ్యవధిలో విలువైన ఆభరణాలు దొంగలించి పరారయ్యారు. చోరీ అయిన నగల విలువ దాదాపు రూ.895 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ దొంగతనం చేసింది ఎవరనేది ఇంతవరకూ తేలలేదు. అయితే కరుడు గట్టిన దొంగల ముఠా పింక్ పాంథర్స్ పని అయి ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ చోరీకి పాల్పడింది పింక్ పాంథర్స్ గ్యాంగ్ అని చెప్పేందుకు ఎలాంటి ఆధారాల్లేనప్పటికీ చోరీ జరిగిన తీరు ఆ ముఠాను గుర్తుకుతెస్తోంది. వీరు గప్‌చుప్‌గా వస్తారు.ఎలాంటి తొట్రుపాటు లేకుండా పని ముగించుకొని వెళ్లిపోతారు. “మ్యూజియంలో చోరీకి పాల్పడిన వారు దొంగతనాల్లో ప్రొఫెషనల్స్‌గా కన్పించారు. ఇంతవరకూ వారి ఆచూకీ దొరకలేదు. పక్కా సమాచారం, ప్రణాళికతో దొంగతనానికి పాల్పడటం చూస్తుంటే పింక్ పాంథర్స్ పనే అనిపిస్తోంది” అని ఫ్రాన్స్ స్క్వాడ్ బ్యూ‘ది స్వీనీ’ మాజీ చీఫ్ బ్యారీ ఫిలిప్స్ అభిప్రాయపడ్డారు.

**45 సెకన్లలో చోరీ..**

ఓసారి ఈ పింక్ పాంథర్స్ గ్యాంగ్ దుబాయ్‌లోని ఓ మాల్‌లో చోరీకి పాల్పడింది. ఆ మాల్‌లోని నగల దుకాణంలోకి కార్లతో దూసుకెళ్లి చేతికందినన్ని వజ్రాలు, ఆభరణాలు తీసుకుని కేవలం 45 సెకన్లలో అక్కడి నుంచి పరారయ్యారు. జపాన్, బ్రిటన్ చరిత్రల్లోనే అతిపెద్ద నగల చోరీకి పాల్పడింది ఈ గ్యాంగే. ప్రముఖ హాలీవుడ్ చిత్రం పింక్ పాంథర్‌లో



చూపించిన ఓ ట్రిక్‌లాంటిదే చేసి 2003లో లండన్‌లోని ఓ నగల దుకాణంలో వజ్రాలను చోరీ చేశారు. అప్పటి నుంచి ఈ గ్యాంగ్‌కు పింక్ పాంథర్ అని పేరొచ్చింది.

**మ్యూజియం చోరీ విలువ రూ.895 కోట్ల పైనే..**

అక్టోబరు 19న పారిస్‌లోని లౌవ్రే మ్యూజియంలో చోరీ జరిగింది. మ్యూజియంలో ఓ వైపు నిర్మాణం జరుగుతుండగా.. అక్కడి నుంచి దుండగులు లోపలికి చొరబడ్డారు. అనంతరం సరుకు రవాణా ఎలివేటర్‌లో అపోలో గ్యాలరీలోకి ప్రవేశించారు. నెపోలియన్ కాలంనాటి వస్తువులు, ఆభరణాలు ఉన్న గ్యాలరీ అద్దాలను పగలగొట్టి అందులోని తొమ్మిది వస్తువులను దొంగలించారు. వీరు వెళుండగా.. అందులోని ఓ ఆభరణం మ్యూజియం బయట పడిపోయింది. మిగతా ఆభరణాల విలువ 88 మిలియన్ యూరోలు (భారత కరెన్సీలో దాదాపు రూ.895 కోట్లు) ఉంటుందని అధికారులు అంచనా వేశారు. ఈ చోరీకి పాల్పడిన దుండగులను పట్టుకునేందుకు దాదాపు 100 మందితో కూడిన దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశారు.



## ఘనంగా సునీల్ కుమార్ జన్మదిన వేడుకలు

**సూర్యాపేట,రాజముద్ర న్యూస్ :** ప్రముఖ వైద్యులు,జ్యోతి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి అధినేత, జనరల్ సర్జన్ బిజ్జ సునీల్ కుమార్ జన్మదిన వేడుకలను బుధవారం గుగులోతు లింగా నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.సూర్యాపేట రూరల్ కాసరబాధ రోడ్డులోని అపూర్వ బదిరుల పాఠశాల విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు జిల్లా కేంద్రంలోని జ్యోతి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసి,సాయి బ్లడ్ బ్యాంకులో లింగా నాయక్,సురేష్, వినోద్,వినయ్,నాగరాజు,హరీష్, ఉపేందర్,శంకర్ తో పాటు పలువురు రక్తదానం చేశారు.ఈ సందర్భంగా లింగా నాయక్ మాట్లాడుతూ డాక్టర్ సునీల్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జాటోత్ సురేష్, జాటోతు భాను,జాటోతు నరసింహ,చింటూ,వినోద్ కుమార్,అశోక్,నవీన్,ధరావత్ వినయ్,నాగరాజు,మనోహర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఒక్కరికి జైలు శిక్ష

**సూర్యాపేట,రాజముద్ర న్యూస్ :** మద్యం సేవించి వాహనాలు నడిపిన ఐదుగురిలో ఒక్కరికి రెండు రోజుల జైలు శిక్ష,జరిమానా మరో నలుగురికి జరిమానా విధించినట్లు సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్సై సాయిరాం తెలిపారు. సూర్యాపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ పలు ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో అయిదుగురుపట్టుబడినట్లు తెలిపారు వారిని



కోర్టులో హాజరుపర్చగా ఒక్కరికి రెండు రోజుల జైలు శిక్ష .2000జరిమానా,మరో నలుగురికి .4,000 జరిమానా విధిస్తూ సూర్యాపేట ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి పి.వి రమణ తీర్పు వెల్లడించినట్లు ఎస్సై తెలిపారు. జిల్లా ఎస్పీ నరసింహ,ఆదేశాల మేరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎస్సై తెలియజేశారు మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాతో పాటు జైలుకు వెళ్లాల్సి ఉంటుందని ఈ సందర్భంగా హెచ్చరించారు. పోలీసులు చేసే వాహన తనిఖీలు ప్రజల ప్రాణరక్షణ కోసమే అని, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.



## సన్‌రైస్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

**సూర్యాపేట,రాజముద్ర న్యూస్ :** సూర్యాపేట జిల్లా దురాజ్‌పల్లి వివేకానంద వృద్ధాశ్రమంలో సన్‌రైస్ యూత్ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వృద్ధాశ్రమంలోని వృద్ధులకు భోజనాన్ని వడ్డించి, వారితో మమేకమై వారి ఆరోగ్యం, అవసరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సన్‌రైస్ యూత్ సంస్థ అధ్యక్షుడు వల్దాస్ రాజీవ్ మాట్లాడుతూ“సేవే మన ధర్మం. వృద్ధులు మనకు మార్గదర్శకులు, వారి కష్టాలను అర్థం చేసుకోవడం ప్రతి యువకుడి బాధ్యత అన్నారు సమాజంలో సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగించడమే మా సంస్థ లక్ష్యం”అని పేర్కొన్నారు. వృద్ధాశ్రమ నిర్వాహకులు సన్‌రైస్ యూత్ సభ్యుల సేవా కార్యక్రమాన్ని ప్రశంసించి,యువత ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం సమాజానికి ఆదర్శమని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏడుకొండలు వెంకటేష్, నవీన్, సాయి, శ్రీధర్, రాహుల్,బంటి,దిలీప్,ప్రదీప్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైజింగ్ - 2047 సిటిజన్ సర్వేలో అందరూ పాల్గొనాలి

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** ఈనెల 25వ తేదీతో ముగియనున్న తెలంగాణ రైజింగ్ 2047 సిటిజన్ సర్వేలో అందరూ పాల్గొనాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన తెలంగాణ రైజింగ్ – 2047 సిటిజన్ సర్వేకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందన్నారు.ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందజేశారని తెలిపారు. భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ – 2047 సిటిజన్ సర్వేను చేపట్టిందన్నారు. www.telangana.gov.in /telanganarising అనే వెబ్సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు , సూచనలను అందించవలసిందిగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలియ చేశారు.






# హెచ్‌పీ పెట్రోల్ బంక్‌లో


# కల్తీ.. కల్తీ..!

## పెట్రోల్‌తో పాటు నీరు.. వినియోగదారుల విశ్వాసం నీటిలో కలిసింది!

## హిందుస్థాన్ పెట్రోలియం సేల్స్ అధికారులు, బంక్ యాజమాన్యం కుమ్మక్కు..

- బిల్లు అడిగితే ఖాళీ రసీద్ చేతిలో పెట్టిన వైనం..
- వినియోగదారులను ముంచుతున్న బంకు యజమానులు..
- ధర్నా కు దిగిన వినియోగదారులు..
- కల్తీతో ఆగిన వాహనం.. రిపేరు చేయించిన బంక్ యజమాన్యం..
- బంక్ లో కనీస వసతులు కరువు..
- హిందుస్థాన్ పెట్రోలియం ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారా...?

**తెలంగాణలో ఇటీవల పెట్రోల్‌లో ఇథనాల్ , నీరు కలిపి ఇంధన కల్తీ చేస్తున్న ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. దీని ఫలితంగా బైకులు నిలిచిపోవడం, మోటార్ వాహనాలు దెబ్బతినడం వంటి సమస్యలు వస్తున్నాయి. వివరాల్లోకి వెళితే... బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మల్లాపూర్ రోడ్డుపై ఉన్న జై శ్రీరాం ఫీల్లింగ్ హిందుస్థాన్ పెట్రోలియం బంక్‌లో పెద్ద ఎత్తున కల్తీ బయటపడింది. వాహనాలకు పెట్రోల్ బదులుగా నీరు నింపడం, వినియోగదారులను మోసం చేయడం, అధికారుల మౌనం ఇవన్నీ కలసి ఒక పెద్ద ఇంధన స్కామ్‌గా మారాయి.**



**- మేడిపల్లి, రాజముద్ర న్యూస్**

బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ మల్లాపూర్ కు వెళ్ళే దారిలో హెచ్ పి పెట్రోల్ బంక్‌లో పెట్రోల్‌కు బదులు నీళ్లొచ్చాయి. శనివారం మధ్యాహ్నం పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీకి చెందిన ప్రవీణ్ కుమార్ పెట్రోల్ పోయించుకునేందుకు పెట్రోల్ బంక్ కు వెళ్లాడు. 1 లీటర్ పెట్రోల్ బుల్లెట్ బండిలో పోయించాడు. బంక్ నుండి ప్రక్కనే ఇంటికి వెళ్లేసరికి బైక్ అగిపోయింది. పెట్రోల్ తీసి చూడగా పెట్రోల్‌కు బదులు నీళ్లొచ్చాయి. ఇదేమని ప్రశ్నించడంతో బంక్ యాజమాన్యానికి, బాధితుడికి మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో బాధితుడు 100 కు డయల్ చేసి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సమయంలో బంక్‌లో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. రాజీవ్ కాలనీకి చెందిన సుమారు వందమంది యువకులు పెట్రోల్ బంక్‌కు చేరుకుని నిర్వాహకులతో వాగ్వాదానికి దిగారు. గత నాలుగు సంవత్సరాలుగా పెట్రోల్ బంక్ నిర్వహిస్తున్నారు. కాగా వాహనదారులను మోసం చేస్తూ పెట్రోల్‌ను కల్తీ చేసి అమ్ముతున్నారని ఆరోపించారు. కాగా పోలీసులు రంగ ప్రవేశం చేసి కల్తీ జరిగిన విషయాన్ని గుర్తించారు. దీంతో పట్టణంలోని కొంతమంది ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు రంగ ప్రవేశం చేసి బంక్ నిర్వాహకుల తరఫున మాట్లాడి ఇరువర్గాలకు ఒప్పందం చేశారు. అనుకోకుండా పొరపాటు జరిగిందని బంక్ నిర్వాహకులు సారీ చెప్పి నష్ట పరిహారం చెల్లించినట్లు సమాచారం.

### బుల్లెట్ బైక్ ఆగిపోవడంతో బయటపడిన కల్తీ..!

సోమవారం మధ్యాహ్నం రాజీవ్‌నగర్ కాలనీకి చెందిన ప్రవీణ్ కుమార్ తన బుల్లెట్ బైక్‌లో లీటర్ పెట్రోల్ నింపించుకున్నాడు. ఇంటికి చేరేలోపే బైక్ ఆగిపోయింది. పెట్రోల్ ట్యాంక్ తెరిచి చూసే సరికి %–% పెట్రోల్ స్థానంలో నీరు కనిపించింది! బాధితుడు బంక్‌కి వెళ్లి ప్రశ్నించగానే వాగ్వాదం తలెత్తింది.





వెంటనే 100 నంబర్‌కి కాల్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

### ఉద్రిక్తత ధర్నాకు దిగిన ప్రజలు..!

ఈ సంఘటనపై రాజీవ్‌నగర్,అంబేద్కర్ నగర్,బోడుప్పల్ ప్రాంతాల నుంచి వందమంది యువకులు బంక్ వద్దకు చేరుకుని ధర్నాకు దిగారు. "హెచ్‌పీ బ్రాండ్ పేరుతో మోసం చేస్తున్నారంటూ" నినాదాలు చేస్తూ బంక్ యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

### బిల్లు అడిగితే ఖాళీ రసీదు..!

బంక్‌లో పెట్రోల్ నింపించుకున్న వినియోగదారులు "బిల్లు అడిగితే ఖాళీ రసీదులు ఇస్తున్నారు" అని ఆరోపించారు. ఇంధన నాణ్యతపై ప్రశ్నిస్తే "తప్పు లేదంటూ బెదిరింపులు" చేస్తున్నారని చెప్పారు.

### పోలీసుల విచారణ నిర్వాహకుల ఒప్పుకోలు..

స్థలానికి చేరుకున్న పోలీసులు బంక్‌లోని నిల్వలను పరిశీలించి కల్తీ జరిగిన విషయం నిర్ధారించారు. తర్వాత పట్టణ ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు జోక్యం చేసుకోవడంతో బంక్ నిర్వాహకులు తప్పు ఒప్పుకొని క్షమాపణ చెప్పి నష్టపరిహారం చెల్లించారు.

### "పొరపాటు జరిగింది" అనే సమాధానం సరిపోతుందా...?

"అనుకోకుండా పొరపాటు జరిగింది" అనే బంక్ యాజమాన్య సమాధానం ప్రజలకు అర్థం కావడం లేదు. ప్రతిరోజూ వందల లీటర్ల ఇంధనం సరఫరా చేసే బంక్‌లో నీరు ఎలా చేరిందనే ప్రశ్నకు సమాధానం లేదు. వారం క్రితం ప్రక్కనే ఉన్న విధ్యుత్ సబ్ స్టేషన్ లో పని చేసే అపరేటర్ హరీష్ పెట్రొల్ పోసుకొని డ్యూటీకి వెళ్ళగా బైక్ మొరాయించింది. వెంటనే బంక్ యజమాన్యాన్ని నిలదీస్తే రిపేర్ చేయించాడు. సోమవారం రాజీవ్‌నగర్ కాలనీకి చెందిన ప్రవీణ్ కుమార్ తన బుల్లెట్ బైక్‌లో లీటర్ పెట్రోల్ నింపించుకున్నాడు. ఇంటికి చేరేలోపే బైక్ ఆగిపోయింది. పెట్రోల్ ట్యాంక్ తెరిచి చూసే సరికి %–% పెట్రోల్ స్థానంలో నీరు కనిపించింది! బాధితుడు బంక్‌కి వెళ్లి ప్రశ్నించగానే వాగ్వాదం తలెత్తింది. మీ బైక్ ను రిపేర్ చేయిస్తానని హామీ ఇచ్చారు.

### హెచ్‌పీ సేల్స్ అధికారులు బంక్ యాజమాన్యం కుమ్మక్కు..?

సేల్స్ అధికారులు తరచుగా బంక్‌ను సందర్శిస్తున్నా, ఇలాంటి ఘటనలు జరగడం వారి నిర్లక్ష్యాన్ని బహిర్గతం చేస్తోంది. ప్రజల ఆస్తి, భద్రతను పట్టించుకోని ఈ నిర్లక్ష్యం హెచ్‌పీ సంస్థ ప్రతిష్ఠకు మచ్చతెస్తోంది.

### బోడుప్పల్‌లో కల్తీ బంకుల సిండికేట్..!

స్థానికుల వాదన ప్రకారం బోడుప్పల్, రోడ్డుల వెంట ఉన్న బంకులు చాలా చోట్ల కల్తీ పెట్రోల్ విక్రయిస్తున్నాయి.

కొన్ని బంకుల్లో డిజిటల్ చిప్‌లతో మీటర్‌లను మాయ చేయడం, లీటర్‌కి కేవలం 800 మిల్లీలీటర్లు మాత్రమే రావడం, ప్రమాదకర రసాయనాలు కలపడం వంటి ఆరోపణలు ఉన్నాయి.

### రాజకీయ ఆశ్రయం కల్తీ దందాకు కవచం

స్థానిక రాజకీయ పార్టీలకు విరాళాలు ఇచ్చే బంక్ యాజమానులు, ఆ ముసుగులో అధికారుల దృష్టి మళ్లించడం, పరీక్షలను తప్పించుకోవడం చేస్తున్నట్లు సమాచారం. ఎవరైనా గట్టిగా నిలదీస్తే రాజకీయ నాయకులను రంగంలోకి దిప్పి కేసులు కాకుండా చూస్తున్నారు. ఈ వ్యవహారం పట్ల ప్రజలు ఆగ్రహంగా ఉన్నారు.

### హిందుస్థాన్ పెట్రోలియం ఉన్నతాధికారులు మేల్కొంటారా..?

ఈ ఘటనలపై ఇప్పటివరకు హిందుస్థాన్ పెట్రొలియం ఉన్నతాధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ప్రజల ప్రాణాలు, వాహనాల భద్రతను ప్రమాదంలోకి నెడుతున్న ఈ కల్తీ దందా కొనసాగుతూనే ఉందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

# భారీగా పెరిగిన సత్య నాదెళ్ల వేతనం



ప్రముఖ టెక్ సంస్థ మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్యనాదెళ్ల జీతం భారీగా పెరిగింది. 2025 ఆర్థిక సంవత్సరంలో ఆయన 96.5 మిలియన్ డాలర్ల వేతనం అందుకోనున్నారు. అంటే మన భారతీయ కరెన్సీ ప్రకారం సుమారు రూ.846 కోట్లు అన్నమాట. ఈ విషయాన్ని కంపెనీ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. 2024 ఆర్థిక సంవత్సరంలో ఆయన అందుకున్న 79.1 మిలియన్ డాలర్ల (రూ.664 కోట్లు)తో పోలిస్తే ఇది 22 శాతం ఎక్కువ. జూన్‌తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో మైక్రోసాఫ్ట్ వృద్ధిలో దూసుకెళ్లింది. దీంతో కంపెనీ షేర్లు దాదాపు 23 శాతం లాభపడ్డాయి. మైక్రోసాఫ్ట్‌లో అందించిన సేవలకు గానూ సత్యనాదెళ్లకు 9.5 మిలియన్ డాలర్లు (రూ.80 కోట్లు) నగదు ప్రోత్సాహకం అందనున్నట్లు కంపెనీ ఫైలింగ్ తెలిపింది. కృత్రిమ మేధ రేసులో మైక్రోసాఫ్ట్ సాధించిన పురోగతి నేపథ్యంలో కంపెనీ బోర్డు ఈ నిర్ణయాన్ని వెలువరించింది. సత్యనాదెళ్ల, ఆయన నాయకత్వ బృందం కృషి వల్ల కృత్రిమ మేధ రంగంలో మైక్రోసాఫ్ట్ మరింత ముందుకువెళ్లిందని సంస్థ బోర్డు పేర్కొంది.






## భారీగా దిగొచ్చిన పసిడి..

### ఒక్క రోజులోనే రూ.9వేలు తగ్గిన బంగారం

**హైదరాబాద్:** రికార్డు ధరలతో ఇటీవల ఆకాశాన్నంటిన బంగారం, వెండి ధరలు తాజాగా కాస్త దిగొస్తున్నాయి. హైదరాబాద్‌లో బుధవారం పసిడి ధర భారీగా పడిపోయింది. క్రితం రోజుతో పోలిస్తే దాదాపు రూ.9వేలకు పైగా తగ్గడం గమనార్హం. అటు వెండి ధర కూడా దిగొచ్చింది. బుధవారం సాయంత్రం 5 గంటల సమయానికి హైదరాబాద్ మార్కెట్‌లో 24 గ్రాముల మేలిమి 10 గ్రాముల పుత్తడి ధర రూ.1,25,250కి పడిపోయింది. 22 క్యారెట్ల ధర రూ.1,14,843గా ఉంది. ఇక వెండి ధర దాదాపు రూ.7వేలు తగ్గింది. నేడు కేజీ వెండి ధర రూ.1,58,000 పలుకుతోంది. వెండి ధర వారం రోజుల్లో దాదాపు రూ.28వేలు తగ్గింది. అంతర్జాతీయ విపణిలో ఔన్సు బంగారం ధర 4,022 డాలర్లకు పడిపోయింది. వెండి ధర 47.84 డాలర్లకు చేరింది. ఇటీవల రికార్డు గరిష్ఠాలకు చేరిన బంగారం, వెండి లోహాల్లో మదుపర్లు లాభార్జనకు దిగడం, అమెరికా డాలర్ బలోపేతం కావడం, అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు కాస్త ఉపశమించడం ఇందుకు కారణమని బులియన్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.




## నీరజ్ చోప్రాకు లెఫ్టినెంట్ కర్నల్ హెూదా ప్రదానం

**ఢిల్లీ:** ఒలింపిక్ పతకాల విజేత నీరజ్ చోప్రాకు ఆర్మీలో లెఫ్టినెంట్ కర్నల్ హెూదాను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రదానం చేశారు. ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన జావెలిన్ త్రో అథ్లెట్ నీరజ్ చోప్రా తొలుత సుబేదార్‌గా 2016లో జాయిన్ అయ్యారు. సుబేదార్ నుంచి 2021లో మేజర్‌గా పదోన్నతి పొందారు. 2022లో 'పరమ విశిష్ట సేవా పతకం'తో కేంద్రం సత్కరించింది. ఇప్పుడు మేజర్ నుంచి లెఫ్టినెంట్ కర్నల్‌గా హెూదా అందుకొన్నారు. భారత అత్యున్నత క్రీడా పురస్కారమైన మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న పురస్కారాన్ని 2021లో అందుకున్న నీరజ్ చోప్రా.. 2022లో పద్మశ్రీ అవార్డును అందుకున్నారు.

## అదంతా అపోహే.. అలా ఎవరూ ఆడరు

### సునీల్ గావస్కర్



కొత్త సారథి నాయకత్వంలో పాత కెప్టెన్లు సరిగా ఆడరని సోషల్ మీడియా వేదికగా కామెంట్లు వస్తున్నాయి. నెట్టింట చాలామంది తమ ఊహాగానాల తోనే ఫ్యాన్స్ వార్స్ నిర్వహిస్తుండటం గమనార్హం. ఇప్పుడే కాదు.. సచిన్ తెండూల్కర్ ధోనీ, విరాట్ సచిన్, శుభ్‌మన్ గిల్ యశస్వి జైస్వాల్ వరకూ ఈ ఫ్యాన్ వార్స్ కొనసాగుతూనే ఉన్నాయి. ఇప్పుడు శుభ్‌మన్ గిల్ సారథ్యంలో తొలి వన్డే ఆడిన రోహిత్ శర్మ విఫలం కావడం పైనా అర్థం లేని చర్చ మొదలైంది. గిల్ కెప్టెన్సీలో ఆడేందుకు రోహిత్ ఇబ్బంది పడుతున్నాడంటూ కామెంట్లు వచ్చాయి. ఎందుకంటే, వన్డే సారథ్య బాధ్యతలు రోహిత్ నుంచే గిల్‌కు వచ్చిన సంగతి తెలిసిందే. అయితే, వీటన్నింటిపైనా భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశాడు. ఎవరూ కూడా కావాలనే ఇలా వ్యవహరించరంటూ వ్యాఖ్యానించాడు. "గత కొన్నేళ్లుగా భారత క్రికెట్ అభిమానుల్లో ఓ అపోహ ఉంది. ఒకరి స్థానంలో మరొకరు కొత్తగా సారథ్య బాధ్యతలు తీసుకుంటే.. అతడి నాయకత్వంలో సీనియర్ క్రికెటర్లు సరిగ్గా ఆడరని భావించడం అలవాటుగా మారిపోయింది. తమ అత్యుత్తమ క్రికెట్‌ను ప్రదర్శించకుండా నూతన కెప్టెన్‌ను ఇబ్బంది పెడతారంటూ కామెంట్లూ చేస్తారు. వారికి నిజం అవసరం లేదు. అసలు వాస్తవం ఏంటంటే.. కెప్టెన్సీ మార్చాక అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వకపోతే జట్టులో నుంచి తప్పిస్తారని కూడా ప్లేయర్‌కూ తెలుసు. అలాంటప్పుడు సారథ్యం కోల్పోయినందుకు ఎంత బాధపడినా.. ఏ ఆటగాడు కూడా ఉద్దేశపూర్వకంగా సరిగ్గా ఆడకుండా ఉండడు" అని గావస్కర్ వ్యాఖ్యానించాడు.

## షార్ట్ టర్మ్ గోల్స్ పెట్టుకొంటేనే ఉత్తమం

### విరాట్‌కు రికీ సూచన



విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ కేవలం వన్డేల్లోనే కొనసాగుతోన్న సంగతి తెలిసిందే. అయితే, ఆసీస్‌తో తొలి వన్డేలో రాణించలేకపోయారు. వారిని ఆడించడంపై పలువురు విమర్శలు చేస్తుండగా.. మరికొందరు మాత్రం కాస్త సమయం ఇవ్వాలని చెబుతున్నారు. క్రికెట్‌లో అన్నీ సాధించారు ఇంకెంతకాలం ఆడతారనే వ్యాఖ్యలూ వినిపించాయి. ఈ క్రమంలో ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ స్పందించాడు. ఎవరినుంచైనా తనకు ఇలాంటి మాటలు వినడం అస్సలు నచ్చదని వ్యాఖ్యానించాడు. "నాకు ఇలాంటివి వినడం నచ్చదు. క్రికెట్ లేదా ఇతర గేముల్లో అంతా సాధించాం అని ఎవరినోటా వినిపించకూడదు. ఎందుకంటే ఆడేటప్పుడు చేయగలిగినవి చాలా ఉంటాయి. అందుకోసం షార్ట్ టర్మ్ గోల్స్‌ను నిర్దేశించుకోవాలి. అలాకాకుండా వచ్చే వన్డే ప్రపంచకప్‌లోనే ఆడతానని భావించకూడదు. ఒక్కో అడుగు ముందుకేస్తూ సాగాలి. ఈ విషయంలో విరాట్ కోహ్లీ ప్రేరణ పొందే ప్లేయర్. తప్పకుండా అతడు ప్రశాంతంగా కూర్చొని... ఆస్ట్రేలియా సిరీస్‌లో తాను సాధించాల్సిన స్వల్పకాలిక లక్ష్యాలను నిర్దేశించుకోవాలి. అలా చేస్తాడని భావిస్తున్నా. వచ్చే ప్రపంచ కప్ వరకూ వేచి ఉంటూ సమయం గడపాల్సిన అవసరం లేదు. విరాట్, రోహిత్ గురించి మనకు చాలా తెలుసు. వారు అత్యుత్తమ దశలో ఉన్నప్పుడు.. భారత బెస్ట్ టీమ్‌లో సభ్యులు. అయితే ఇప్పటికి.. రాబోయే వరల్డ్ కప్ నాటికి ఉత్తమ ప్రదర్శనను రాబట్టగలరా? అనేది స్టార్ ప్లేయర్లు తెలుసుకోవాలి" అని రికీ వ్యాఖ్యానించాడు.

# వాతావరణం వల్లే.. రోహిత్-కోహ్లీ విఫలం

### బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్



భారీ అంచనాలతో బరిలోకి దిగిన భారత స్టార్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ విఫలం కావడం అభిమానులను నిరాశకు గురి చేసింది. కనీసం రెండంకెల స్కోరు కూడా చేయలేదు. దీంతో వీరిపై తీవ్రస్థాయిలో విమర్శలు వచ్చాయి. అయితే, వారి ఆట తీరుపై వాతావరణం ప్రభావం చూపించిందని టీమ్‌ఇండియా బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ వెల్లడించాడు. ఒక్క మ్యాచ్‌లో రాణించలేకపోయినంత మాత్రాన ఆందోళన పడక్కర్లేదని తెలిపాడు. రోహిత్, విరాట్‌కు ఎంతో అనుభవం ఉందని పేర్కొన్నాడు. పరిమిత ఓవర్ల క్రికెట్‌కు దూరమైనట్లు వస్తున్న వార్తలను కొట్టిపడేశాడు. "రోహిత్ - విరాట్ కోహ్లీ విషయంలో ఎలాంటి ఆందోళన లేదు. వారు ఆటకు దూరమయ్యారని అనుకోవడం లేదు. ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత ఐపీఎల్‌లో ఆడారు. ఇప్పుడు అత్యుత్తమంగా సన్నద్ధమయ్యారు. అయితే, తొలి వన్డేకు వర్షం పలుమార్లు ఆటంకం కలిగించింది. వాతావరణం వల్ల ఆటపై ఏకాగ్రత కోల్పోయే అవకాశాలు ఉంటాయి. ఒకవేళ ఆసీస్ కూడా తొలుత బ్యాటింగ్ చేయాల్సివచ్చినా ఇలాంటి పరిస్థితులు ఉంటాయి. ఇన్నింగ్స్‌కు నాలుగైదు సార్లు అంతరాయం కలిగింది. సీనియర్ ప్లేయర్లకు గొప్ప అనుభవం ఉంది. ఆస్ట్రేలియాకు రాకముందు మంచిగా ప్రాక్టీస్ చేశారు. ఇప్పుడు ఒక్క మ్యాచ్‌లో సరిగా ఆడనంత మాత్రాన జడ్జ్ చేయాల్సిన అవసరం లేదు. ఫిట్‌నెస్ విషయంలోనూ ఏ ఇబ్బంది లేదు. మంచి లయలోనే ఉన్నారు. నెట్స్‌లోనూ బాగా సాధన చేశారు. తప్పకుండా రెండో వన్డేలో అదరగొట్టేస్తారని భావిస్తున్నా" అని సితాన్షు వెల్లడించాడు.

### పిచ్ పాత్ర కూడా కీలకమే : రవిశాస్త్రి

"రోహిత్, విరాట్ కోహ్లీ ఏడు నెలల తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌లోకి వచ్చారు. పెర్త్ పిచ్ బౌలింగ్‌కు అనుకూలం. వర్షం పడటంతో బ్యాటర్లకు ఏమాత్రం స్వేచ్ఛ దొరకలేదు. ఆస్ట్రేలియా టాస్ నెగ్గడం కూడా ఆ జట్టుకు కలిసొచ్చింది. చాన్నాళ్ల తర్వాత ఆడుతున్నప్పుడు ఇలాంటి పరిస్థితులు ఎదురైతే ఇబ్బంది పడటం సహజమే. ఆస్ట్రేలియాలో ఆడటం ఎవరికైనా కష్టమే. పెర్త్ పిచ్, వాతావరణ పరిస్థితులకు అలవాటు కావడం కూడా పెద్ద సవాల్. అదనంగా బౌన్స్ రాబట్టే సమయంలో నాణ్యమైన బౌలర్లను ఎదుర్కోవాలంటే ఈజీ కాదు. అయితే, అడిలైడ్‌లో పరిస్థితులు కాస్త భిన్నంగా ఉండొచ్చు" అని భారత మాజీ ప్రధాన కోచ్ రవిశాస్త్రి వ్యాఖ్యానించాడు.

## అలా జరిగి ఉంటే.. సచిన్ కంటే 5వేల రన్స్ ఎక్కువ చేసేవాడిని : మైక్ హస్సీ



ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మైక్ హస్సీ భారత అభిమానులకూ సుపరిచితుడే. ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌కు ప్రాతినిధ్యం వహించాడు. ఆ జట్టుకు కోచ్‌గానూ బాధ్యతలు నిర్వర్తిస్తున్నా డు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్‌పై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్‌గా మారాయి. తాను ముందుగా అరంగేట్రం చేసి ఉంటే సచిన్ కంటే ఎక్కువగా పరుగులు చేసేవాడినని వ్యాఖ్యానించాడు. అయితే, ఇదంతా తనకు వచ్చిన కలగా పేర్కొనడం గమనార్హం. "నేను సచిన్ కంటే కనీసం 5వేల పరుగులు ఎక్కువగా చేసుండేవాడిని. బహుశా అత్యధిక సెంచరీలు, ఎక్కువ విజయాలు, ఎక్కువ యాషెస్ సిరీస్‌లను నెగ్గడం, అత్యధికంగా వరల్డ్ కప్‌లు సాధించి ఉండేవాడిని. దురదృష్టవశాత్తూ ఉదయాన్నే నిద్ర లేవడంతో అవన్నీ మాయ-మైపోయాయి. అప్పుడు అర్థమైంది అదంతా కల అని. త్వరగా అరంగేట్రం చేసిఉంటే బాగుండేదని ఇప్పుడు అనిపిస్తుంది. అయితే, నాకు అవకాశం వచ్చినప్పుడు ఆటపై మరింత అవగాహనతో ఉన్నా" అని హస్సీ తెలిపాడు. మైక్ హస్సీ 28వ ఏట అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టాడు. అప్పటికి దేశవాళీలో 61 సెంచరీల సాయంతో 23వేలకు పైగా పరుగులు చేశాడు. ఆసీస్ తరఫున 2004లో అరంగే ట్రం చేసిన హస్సీ.. మూడు ఫార్మాట్లలో కలిపి 12,398 పరుగులు చేశాడు. 79 టెస్టుల్లో 6,235 పరుగులు, 185 వన్డేల్లో 5,442 పరుగులు, 38 టీ20ల్లో 721 పరుగులు చేశాడు. ఇక ఐపీఎల్‌లోనూ 59 మ్యాచులు ఆడిన హస్సీ 1,9 77 రన్స్ చేశాడు. చివరికి 2012లోనే హస్సీ అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పేశాడు. ఇక సచిన్ విషయానికొస్తే.. భారత క్రికెట్ దిగ్గజం 200 టెస్టుల్లో 15,921 పరుగులు, 463 వన్డేల్లో 18,426 పరుగులు, ఒకే ఒక్క టీ20లో 10 రన్స్ చేశాడు. వంద సెంచరీలు చేసిన ఏకైక క్రికెటర్. అయితే, సచిన్ 16 ఏళ్ల వయసులో అరంగేట్రం చేశాడు. దాదాపు 24 ఏళ్లపాటు అతడి కెరీర్ కొనసాగింది. బౌలర్‌గానూ ఇంటర్నేషనల్ క్రికెట్‌లో 200+ వికెట్లు తీయడం గమనార్హం. సచిన్ 2013లో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు.

## భారత్‌లోనే మహిళల వన్డే ప్రపంచ కప్ ఫైనల్



మహిళల వన్డే ప్రపంచకప్ లీగ్ స్టేజ్ ముగింపు దశకు చేరుకుంటోంది. ఇప్పటికే మూడు టీమ్‌లు సెమీస్‌కు చేరుకోగా.. నాలుగో బెర్తు ఖరారు కావాల్సి ఉంది. తమకు మరో మ్యాచ్ మిగిలి ఉండగానే మెగా టోర్నీ నుంచి బంగ్లాదేశ్, పాకిస్థాన్ ఎలిమినేట్ అయిపోయాయి. భారత్, న్యూజిలాండ్, శ్రీలంక టాప్-4లోకి వచ్చేందుకు పోటీపడుతున్నాయి. ఈ క్రమంలో మహిళల వన్డే ప్రపంచ కప్ ఫైనల్‌కు సంబంధించి అప్‌డేట్ ఒకటి వచ్చింది. ఫైనల్ మ్యాచ్ కూడా భారత్ వేదికగానే జరగనుంది. నవీ ముంబయి దీనికి ఆతిథ్యం ఇవ్వనుంది. పాకిస్థాన్ టోర్నీ నుంచి నిష్క్రమించడంతో ఐసీసీకి వెసులుబాటు దక్కింది. ఒకవేళ పాక్ ఫైనల్‌కు చేరుకుంటే.. ఆ మ్యాచ్‌ను కొలంబోలో నిర్వహించాల్సి ఉండేది. ఇప్పుడు లీగ్ స్టేజ్‌లోనే ఔట్ కావడంతో ఫైనల్ భారత్‌లోనే జరగనుంది. తొలి సెమీస్ (అక్టోబర్ 29)కు ఇంకా వేదికను ఖరారు చేయలేదు. ఆ మ్యాచ్‌కు ఇండోర్ ఆతిథ్యం ఇచ్చే అవకాశం ఉంది. రెండో సెమీస్ (అక్టోబర్ 30) నవీ ముంబయిలోనే జరగనుంది. నవంబర్ 2న మహిళల వన్డే ప్రపంచ కప్ ఫైనల్ ఉంది.


### గురువారం మ్యాచ్ కీలకం..

తొలి రెండు మ్యాచుల్లో గెలిచి అదరగొట్టిన భారత్‌కు ఆ తర్వాత కలిసి రాలేదు. వరుసగా మూడింట్లో ఓడి సెమీస్ అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. గురువారం న్యూజిలాండ్‌తో మ్యాచ్ టీమ్‌ఇండియాకు అత్యంత కీలకం. ఇందులో ఏమాత్రం ఓడినా సెమీస్‌కు చేరుకోవడం మరింత కష్టంగా మారడం ఖాయం. ఎందుకంటే నాలుగో బెర్తు కోసం రేసులో కివీస్, శ్రీలంక మాత్రమే ఉన్నాయి. కివీస్‌పై విజయం సాధిస్తే భారత్ ఇబ్బందిలేకుండా సెమీస్‌కు చేరుకుంటుంది. ఇక చివరి లీగ్ మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌తో టీమ్‌ఇండియా అక్టోబర్ 26న తలపడనుంది.




## కంటెంట్ క్రియేటర్ల సేఫ్టీ కోసం యూట్యూబ్ కొత్త టూల్..

క్రియేటర్ల భద్రత దృష్ట్యా యూట్యూబ్ కొత్త ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ టూల్‌ను ప్రవేశపెట్టింది. 'లైక్‌నెస్ డిటెక్షన్ టూల్' పేరిట దీన్ని విడుదల చేసింది. ఏఐ సాయంతో రూపొందించిన లేదా మార్పులు చేసిన నకిలీ (డీప్‌ఫేక్) వీడియోలను ఈ టూల్ ద్వారా గుర్తించవచ్చు. ఏఐ వినియోగంతో కంటెంట్ క్రియేషన్ పెరిగిపోతున్న నేపథ్యంలో యూజర్ల భద్రతను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు యూట్యూబ్ తెలిపింది. ఈ టూల్ యూట్యూబ్ స్టూడియోలోని 'కంటెంట్ డిటెక్షన్' విభాగంలో అందుబాటులో ఉంటుంది. దీన్ని వినియోగించాలంటే క్రియేటర్లు ముందుగా తమ ఐడీని ధ్రువీకరించుకోవాల్సి ఉంటుంది. దీని కోసం ఫొటో ఐడీతో పాటు చిన్న సెల్ఫీ వీడియోను అప్‌లోడ్ చేయాలి. ఈ టూల్ కంటెంట్ ఐడీలా పనిచేస్తుందని యూట్యూబ్ తెలిపింది. ఇది కాపీరైట్ కంటెంట్‌ను కాకుండా వ్యక్తి ముఖాన్ని గుర్తిస్తుందని పేర్కొంది. సెటప్ ప్రక్రియలో అప్‌లోడ్ చేసిన ఫొటో ఆధారంగా సిస్టమ్ కొత్త వీడియోలను స్కాన్ చేస్తూ.. మీ ముఖం ఉన్న వీడియోలను గుర్తిస్తుందని తెలిపింది. ఒకసారి ధ్రువీకరణ పూర్తయిన తర్వాత క్రియేటర్ల ముఖంతో ఏఐ సృష్టించిన వీడియో యూట్యూబ్‌లో కనిపిస్తే వారికి వెంటనే అలర్ట్ వస్తుంది. దీంతో మీరు వీడియో టైటిల్, ఛానెల్ పేరు, వ్యూస్ వంటి పూర్తి వివరాలను చూడొచ్చు. అంతేకాక ఆ వీడియో తొలగించేందుకు యూట్యూబ్ నేరుగా రిక్వెస్ట్ ఆప్షన్‌నూ అందిస్తుంది. ఏఐ సాయంతో మార్పులు చేసిన వీడియోలను గుర్తించడమే కాకుండా, కాపీహక్కులు ఉల్లంఘించిన వీడియోలపై కాపీరైట్ రిమూవల్ రిక్వెస్ట్ ఫైలింగ్ సౌకర్యాన్ని కూడా ఈ టూల్ అందిస్తుంది. క్రియేటర్లకు తమ అనుమతి లేకుండా వాడిన కంటెంట్‌పై చర్య తీసుకునే అవకాశం ఉంటుంది. ఈ ఫీచర్‌ను తొలుత యూట్యూబ్ పార్టనర్ ప్రోగ్రామ్ సభ్యులైన కొంతమంది క్రియేటర్లకు మాత్రమే అందిస్తున్నట్లు యూట్యూబ్ తెలిపింది. ముఖ్యంగా డీప్‌ఫేక్, ఇంటర్‌పర్సనేషల్ సమస్యలు ఎదుర్కొనే క్రియేటర్లకు ఈ ఫీచర్‌ను అందిస్తున్నామని, 2026 జనవరి నాటికి అందరు క్రియేటర్లకు అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు యూట్యూబ్ తెలిపింది.




## ఓపెన్ ఏఐ బ్రౌజర్ అట్లాస్ ఆవిష్కరణ

ప్రపంచవ్యాప్తంగా చాట్‌జీపీటీ ద్వారా వినియోగదారులను ఆకట్టుకున్న ఓపెన్‌ఏఐ సంస్థ కృత్రిమమేధ రంగంలో మరో ముందడుగు వేసింది. అట్లాస్ పేరుతో బ్రౌజర్‌ను ఆవిష్కరించింది. కృత్రిమ మేధతో పనిచేసేలా దీనిని రూపొందించినట్లు కంపెనీ సీఈవో శామ్ ఆల్ట్‌మన్ వెల్లడించారు. యాపిల్ మ్యాక్ ఓఎస్‌లో అట్లాస్ అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. ఇది గూగుల్ బ్రౌజర్ లాగానే పని చేసినా.. మరికొన్ని సరికొత్త ఫీచర్లు, ఇంటర్‌ఫేస్‌ను కూడా ఇందులో అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. తాము రూపొందించిన బ్రౌజర్ గూగుల్ క్రోమ్‌కు బలమైన పోటీ ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. కృత్రిమమేధ రంగంలో తనదైన ముద్ర వేయడానికి ఓపెన్ ఏఐ అట్లాస్ అనే ఏఐ-ఆధారిత బ్రౌజర్‌ను ప్రారంభించింది. చాట్‌జీపీటీతో రూపొందించిన ఈ బ్రౌజర్ వినియోగదారుల అవసరాలను అర్థం చేసుకోవడమే కాకుండా వారి లక్ష్యాలను సాధించడంలో సహాయపడే 'సూపర్-అసిస్టెంట్'ను రూపొందించడంలో తమకు సహకారం అందిస్తుందని కంపెనీ పేర్కొంది. ఇందులోని సైడ్‌బార్‌లో ఉండే 'ఆస్క్ చాట్‌జీపీటీ' దీని ద్వారా వినియోగదారులు వెబ్‌సైట్‌లో నేరుగా తమ ప్రశ్నలకు సమాధానాలు పొందవచ్చు. అట్లాస్ ను ఓపెన్‌ఏఐతో అనుసంధానించడం వల్ల ఈ బ్రౌజర్ సహాయంతో వినియోగదారులు హెూటల్ బుకింగ్‌లు, కిరాణా సామగ్రిని కొనుగోలు చేయడం, నోట్స్‌ను ఎడిట్ చేసుకోవడం వంటివి చేసుకునే అవకాశం ఉంటుంది. అట్లాస్ మొదట వెర్షన్‌లో అందుబాటులోకి వస్తోంది.

# రామ్‌చరణ్‌తో జోడిగా కృతి సనన్!

## చాన్స్ ఇచ్చిన సుకుమార్



ఇతర భాషల నుంచి చాలా మంది ముద్దుగుమ్మలు మన దగ్గరకు వచ్చి స్టార్స్ గా మారుతున్నారు. తెలుగు అమ్మాయిలకు మంచి అవకాశాలు వస్తున్నా కూడా ఇతర భాషల హీరోయిన్స్ మన దగ్గర స్టార్ డమ్ సొంతం చేసుకుంటున్నారు. కన్నడ నుంచి వచ్చిన రష్మిక మందన్న తెలుగు సినిమాలతోనే విపరీతమైన క్రేజ్ తెచ్చుకుంది. అలాగే హిందీ నుంచి వచ్చిన మృణాల్ మన దగ్గర టాప్ హీరోయిన్.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎంతో మంది పేర్లు లిస్ట్ లో ఉంటాయి. అయితే ఇతర భాషల నుంచి వచ్చిన అందరు హీరోయిన్స్ సక్సెస్ అవ్వరూ.. కొంతమంది మాత్రం బ్యాక్ టు బ్యాక్ డిజాస్టర్ అందుకుంటూ ఉంటారు. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా. తెలుగులో డిజాస్టర్ అందుకుంది.. బాలీవుడ్ లోనూ పెద్దగా హిట్స్ లేవు. ఆయినా కూడా ఇప్పుడు ఓ బడా హీరో పిలిచి మరి ఛాన్స్ ఇచ్చాడు ఆ అమ్మడికి.. ఇంతకూ ఆమె ఎవరో కాదు.. బాలీవుడ్ పొడుగుకాళ్ల సుందరి కృతి సనన్. బాలీవుడ్ బ్యూటీ కృతి సనన్ గురించి చెప్పక్కర్లేదు. ఇప్పుడు హిందీలో సెటిల్ అయిన భామ.. ముందుగా తెలుగులోనే నటించింది. మహేష్ బాబు, సుకుమార్ కాంబోలో వచ్చిన 1 నేనొక్కడినే చిత్రంతో నటిగా తెరంగేట్రం చేసింది. ఆ సినిమా పెద్దగా ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. ఆతర్వాత నాగచైతన్యతో కలిసి దోచేయ్ అనే సినిమా చేసింది. ఈ సినిమా డిజాస్టర్ అవ్వడంతో బాలీవుడ్ షిఫ్ట్ అయ్యి అక్కడే వరుస సినిమాల్లో నటిస్తుంది. మొన్నామధ్య ప్రభాస్ తో కలిసి ఆదిపురుష్ అనే సినిమా చేసింది. రామాయణం నేపథ్యంలో వచ్చిన ఈ సినిమా డబుల్ డిజాస్టర్ అయ్యింది. ఇక ఇప్పుడు ఈ అమ్మడికి సుకుమార్ ఛాన్స్ ఇచ్చారని తెలుస్తుంది. సుకుమార్, రామ్ చరణ్ కాంబినేషన్‌లో రాబోతున్న సినిమాలో కృతి సనన్ హీరోయిన్ గా నటిస్తుందని టాక్ వినిపిస్తుంది.



## అతనిలో ఉన్న ఎనర్జీ నేనెక్కడా చూడలేదు : రాశీ ఖన్నా


యంగ్ హీరోయిన్ రాశీఖన్నా వరుస సినిమాలతో దూసుకుపోతూ ఇండస్ట్రీలో రాణిస్తోంది. ఇటీవల 'తెలుసు కదా' చిత్రంతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న ఈ భామ త్వరలో 'ఉస్తాద్ భగత్ సింగ్'తో రాబోతుంది. పవర్ స్టార్, హరీష్ శంకర్ కాంబోలో రాబోతున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ మూవీ త్వరలోనే విడుదల కానుంది. ఈనేపథ్యంలో.. రాశీఖన్నా వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొంటూ ఆసక్తికర కామెంట్స్ చేస్తూ వార్తల్లో నిలుస్తోంది. తాజాగా, రాశీఖన్నా టాలీవుడ్ హీరోపై ప్రశంసలు కురిపించింది. "ఎన్టీఆర్ యాక్టింగ్ విషయంలో చాలా ఫ్యాషన్‌గా ఉంటారు. అతనిలో ఉన్న ఎనర్జీని నేనెక్కడా చూడలేదు. ఎన్టీఆర్ అంత ఎనర్జిటిక్‌గా ఎవరూ ఉండరు. అతనిని చూసి నేను కూడా చాలా స్ఫూర్తి పొందాను. నేనెప్పుడూ ఒక విషయాన్ని చెప్తుంటారు. మీరు ఎనర్జీ డ్రింక్ ఏదైనా తాగుతారా? అని అంటాను. ఎందుకంటే మీరు చాలా ఎనర్జీగా ఉంటారు కదా అని చెప్పాను. ఎన్టీఆర్ పది పెజీల డైలాగులను కూడా అలవోకగా చెప్పేస్తారు. తెలుగులో చాలా బాగా మాట్లాడతారు. అతని డైలాగ్ డెలివరీ ఎంతగానో నచ్చుతుంది. అతన్ని చూసి మనం చాలా నేర్చుకోవచ్చు" అని చెప్పుకొచ్చింది. ప్రజెంట్ ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# పాండవుల పక్షాన ఉన్న కర్ణుడు..

## ప్రభాస్ కొత్త సినిమా థీమ్ ఇదే..

హను రాఘవపూడి, ప్రభాస్ కాంబినేషన్‌లో ఓ సినిమా తెరకెక్కుతోన్న విషయం తెలిసిందే. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా రూపుదిద్దుకుంటోంది. ప్రభాస్‌కు జంటగా సోషల్‌మీడియా స్టార్ ఇమాన్వీ నటిస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఒక అప్‌డేట్‌ను మూవీ టీమ్ పంచుకుంది. రేపు ఉదయం దీని టైటిల్‌ను ప్రకటించనున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈ మేరకు ఆ ఆసక్తికరమైన క్యాప్షన్‌ను పంచుకుంది. 'పాండవుల పక్షాన ఉన్న కర్ణుడు..' అనే క్యాప్షన్‌తో ఓ పోస్టర్‌ను విడుదల చేసింది. '1932 నుంచి ఇతడి కోసం అందరూ వెతుకుతున్నారు'. 'ఒంటరిగా పోరాడిన బెటాలియన్' అనే ట్యాగ్‌లైన్‌లు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. ఈ సినిమా 'ఫౌజీ' (వర్కింగ్ టైటిల్)తో ప్రచారంలో ఉంది. విభిన్నమైన కథ, భారీ బడ్జెట్‌తో సిద్ధమవుతోంది. ఇందులో ప్రభాస్ సైనికుడిగా కనిపించనున్నారు. 1930వ దశకంలో జరిగే కథగా.. మాతృభూమి ప్రజలకు న్యాయాన్ని అందించడానికి ఓ యోధుడు చేసే పోరాటంగా మూవీ రానుంది. వాస్తవ సంఘటనలకు కొంత ఫిక్షన్ జోడించి హను రాఘవపూడి ఈ కథను సిద్ధం చేశారు.






## రమ్యకృష్ణకు అంతమంది లైన్ వేశారా



తెలుగు, తమిళ ఇండస్ట్రీల్లో స్ట్రాంగ్ ఉమెన్ క్యారెక్టర్స్‌తో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందిన హీరోయిన్ రమ్యకృష్ణ. ఇటీవల జీ తెలుగు షో జయమ్ము నిశ్చయమ్మురాలో సందడి చేసింది. గ్లామర్ హీరోయిన్‌గా కెరీర్ ప్రారంభించిన రమ్యకృష్ణ, రాఘవేంద్రరావు దర్శకత్వంలో వరుసగా సినిమాలు చేసి స్టార్ స్టేటస్ దక్కించుకుంది. ఇక బాహుబలిలో శివగామి పాత్ర ద్వారా కెరీర్‌లో మరో మెట్టు ఎక్కిన విషయం తెలిసిందే. తాజాగా జగపతి బాబు షోకి హాజరైన రమ్యకృష్ణ ఆసక్తికర కామెంట్స్ చేసింది. అయితే రమ్యకృష్ణ ఎంట్రీతో షో హోస్ట్ జగపతిబాబు కుర్రాడిలా మారి, స్టైలిష్‌గా ప్రవర్తించడం, టీషర్ట్‌లో యంగ్ లుక్‌లో కనిపించడం, స్టెప్పులేసి రమ్యకృష్ణని ఇంప్రెస్ చేసుకోవడానికి ప్రయత్నించడం హైలైట్‌గా నిలిచింది. రమ్యకృష్ణ, తన ఫన్నీ ఎక్స్‌ప్రెషన్స్‌తో జగపతిబాబును కవర్ చేయడం, కౌంటర్ ఇచ్చి షోను మరింత ఆసక్తికరంగా మార్చడం ప్రేక్షకులను అలరించింది. మొత్తంగా రమ్యకృష్ణ, జగపతిబాబు మధ్య ఫన్నీ కౌంటర్ డైలాగ్స్, ఎంటర్టైనింగ్ ఎక్స్‌ప్రెషన్స్‌లు షోను సక్సెస్‌ఫుల్‌గా మార్చనున్నాయి. నీకు చిన్నప్పట్నుంచి చాలా మంది సైట్ కొట్టడం, ప్రేమించడం, పడి దొర్లడం.. అని జగపతిబాబు చెబుతుండగానే .. ఇన్‌క్లూడింగ్ యూ(నువ్వు కూడా) అంటూ జగ్గు బాయ్ ముఖం మీదే నవ్వుతూ చెప్పేసింది. దీనికి జగపతి బాబు కూడా స్మైలింగ్ ఎక్స్ ప్రెషన్స్ ఇచ్చారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ప్రోమోలు నెట్టింట వైరలవుతున్నాయి. కాగా, రమ్యకృష్ణ పాజిటివ్, నెగటివ్ పాత్రలలో ఆకట్టుకుంటూ ఉంటే, జగపతిబాబు కూడా క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా పవర్‌ఫుల్ రోల్స్‌తో ప్రేక్షకులను అలరిస్తున్నారు. ఇలాంటి ఎంటర్టైనింగ్ కంటెంట్, బలమైన పాత్రల కలయిక, ప్రేక్షకుల మన్ననలు రమ్యకృష్ణ, జగపతిబాబులని టాప్ ఫేవరేట్స్‌గా నిలబెట్టింది.

# బాలీవుడ్‌లో బిజీగా శ్రీలీల

పైకి ఖాళీగా ఉన్నట్లే కనిపిస్తుంది కానీ నిజానికి చాలా బిజీగా ఉన్నారు శ్రీలీల. అస్సలు ఖాళీ లేకుండా ఉన్నారీ భామ. ఓవైపు టాలీవుడ్.. మరోవైపు బాలీవుడ్.. ఇంకోవైపు కోలీవుడ్.. అన్ని ఉడ్లలో మోస్ట్ వాంటెడ్ అయిపోతున్నారు శ్రీలీల. ముఖ్యంగా ముంబై నుంచి అమ్మడికి అదిరిపోయే అవకాశాలు వస్తున్నాయి. ఆల్రెడీ కార్తిక్ ఆర్యన్ హీరోగా శ్రీలీల హిందీలో డెబ్యూ చేస్తున్నారు. ఈ చిత్ర షూటింగ్ వేగంగా జరుగుతుంది. 2026 ఫస్టాఫ్‌లో విడుదల కానుంది ఈ చిత్రం. ఇది సెట్స్‌పై ఉండగానే.. మరో రెండు మూడు ఆఫర్స్ శ్రీలీల ఖాతాలో చేరిపోయేలా ఉన్నాయి. మరోవైపు రణ్‌వీర్ సింగ్‌తో అట్లీ దర్శకత్వంలో ఓ యాడ్ చేసారు శ్రీలీల. దీన్ని ఏకంగా ఓ సినిమా రేంజ్‌లో తెరకెక్కించారు అట్లీ. తెలుగులోనూ ఫుల్ బిజీగా ఉన్నారు శ్రీలీల. ఇప్పటికే పవన్‌తో నటిస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ షూట్ పూర్తి కాగా.. మాస్ జాతర అక్టోబర్ 31న విడుదల కానుంది. ఈ రెండింటి తర్వాత శ్రీలీల తెలుగులో గ్యాప్ తీసుకుంటున్నారు. మరోవైపు తమిళంలో పొంగల్‌కు పరాశక్తితో రాబోతున్నారు. మూడు ఇండస్ట్రీలను కవర్ చేస్తూ సూపర్ బిజీ అయిపోయారు ఈ బ్యూటీ. వరస సినిమాలైతే చేస్తున్నారు కానీ విజయాల విషయంలో మాత్రం కాస్త వెనకబడ్డారు శ్రీలీల. చివరగా గుంటూరు కారం పర్లేదనిపిస్తే.. భగవంత్ కేసరి హిట్ లిస్టులో చేరింది. ఆ తర్వాత పుష్ప 2లో కిస్ కిస్ కిసిక్ పాటతో దేశాన్ని ఊపేసారు ఈ బ్యూటీ. ఇప్పుడు మళ్లీ జోరు పెంచేస్తున్నారు. మరి ఇందులో ఆమె కోరుకున్న విజయం ఏ ఇండస్ట్రీ నుంచి వస్తుందో చూడాలి.



# ఆర్‌టీ76తో వస్తున్న మాస్‌మహారాజ్ రవితేజ






అభిమానులకు కావాల్సిన ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ అందించేందుకు రవితేజ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ఫుల్ బిజీగా మారిపోయాడు. ఇప్పటికే భాను భోగవరపు దర్శకత్వంలో నటిస్తోన్న మాస్ జాతర సినిమా అక్టోబర్ 31న విడుదలకు రెడీ అవుతోంది. ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ నేపథ్యంలో మూవీ ప్రమోషన్స్ కూడా కొనసాగుతున్నాయి. కాగా ఈ సినిమా రిలీజ్ కాకముందే రవితేజ కొత్త సినిమా వార్త నెట్టింట వైరల్ అవుతోంది. కిశోర్ తిరుమల దర్శకత్వంలో రవితేజ నటిస్తోన్న తాజా ప్రాజెక్ట్ ఆర్‌టీ76. ఈ చిత్రంలో అమిగోస్ ఫేం ఆషికా రంగనాథ్ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కాగా ఈ మూవీ అప్‌డేట్ షేర్ చేసి మూవీ లవర్స్, అభిమానుల్లో జోష్ నింపుతోంది ఆషికా రంగనాథ్. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ స్పెయిన్‌లో కొనసాగుతోంది. స్పెయిన్‌లో సాంగ్ షూట్ పూర్తయిన సంబంధించిన విషయాన్ని ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసింది. ఈ షూట్‌తో స్పెయిన్ షెడ్యూల్ కూడా పూర్తయినట్టు తెలిపింది. రవితేజ్ అండ్ టీం త్వరలోనే ఇండియాకు తిరిగిరానుంది. ఇంకా టైటిల్ ఫిక్స్ కాని ఈ ప్రాజెక్టు 2026 సంక్రాంతి కానుకగా విడుదల కానుంది. ఇండియాకు తిరిగిరాగానే మాస్ జాతర ప్రమోషన్స్‌తో బిజీ కానున్నాడు రవితేజ. ఈ చిత్రలో రవితేజ రైల్వే పోలీసాఫీసర్‌గా సందడి చేయబోతున్నాడు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సంయుక్తంగా తెరకెక్కుతున్నీ చిత్రంలో రాజేంద్రప్రసాద్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నాడు.

## మొదటి రోజు థామా కలెక్షన్లు ఎంతో తెలుసా



నేషనల్ క్రష్ రష్మిక మందన, బాలీవుడ్ హీరో ఆయుష్మాన్ ఖురానా ప్రధాన పాత్రల్లో దర్శకుడు ఆదిత్య సర్పోదర్ రూపొందించిన హారర్ కామెడీ చిత్రం థామా'. ఈ సినిమా దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఫస్ట్ షో నుంచే పాజిటివ్ టాక్ దక్కించుకున్న ఈ చిత్రం మంచి వసూళ్లను రాబడుతుంది. ఈ చిత్రం తొలిరోజే రూ. 25.11 కోట్ల వసూళ్లు రాబట్టినట్లు చిత్రబృందం ప్రకటించింది. అంతేగాకుండా ఆయుష్మాన్ ఖురానా కెరీర్‌లో మొదటిరోజు ఈ స్థాయిలో వసూళ్లు సాధించిన మొదటి చిత్రంగా థామా' చిత్రం నిలిచింది. మరోవైపు వీకెండ్ వస్తుండటంతో ఈ కలెక్షన్లు మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ సినిమాను మాడాక్ ఫిల్మ్స్ నిర్మించింది.

# స్పీడ్ పెంచిన శ్రీనిధి శెట్టి



టాలీవుడ్‌లో మరో క్రేజీ కాంబినేషన్ ఫిక్స్ అయ్యింది. విక్టరీ వెంకటేశ్, దర్శకుడు త్రివిక్రమ్ కాంబినేషన్‌లో ఓ చిత్రం రూపుదిద్దుకుంటున్న విషయం తెలిసిందే. హారిక అండ్ హాసిని చిత్ర నిర్మాణ సంస్థ ఈ సినిమాను నిర్మిస్తోంది. అయితే ఈ సినిమాలో కథానాయిక విషయంలో శ్రీనిధి శెట్టి, రాశీ ఖన్నా అంటూ పలువురి పేర్లు తెర మీదకు వచ్చినా చివరకు కన్నడ నటి శ్రీనిధి శెట్టిని ఫైనల్ చేశారు. తాజాగా మంగళవారం శ్రీనిధి జన్మదినాన్ని పురస్కరించుకుని మేకర్స్ శుభాకాంక్షలు తెలుపుతూ అధికారికంగా ప్రకటించారు. ఇప్పటికే ఈ ఏడాది హిట్3 చిత్రంతో మంచి విజయం రుచి చూసిన శ్రీనిధి దీపావళికి తెలుసు కదా అనే సెన్సిబుల్ సినిమాతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇది ఇలా ఉండగానే విక్టరీ వెంకటేశ్, త్రివిక్రమ్ వంటి అగ్ర స్థాయి టీమ్‌తో పని చేసే ఛాన్స్ దక్కడంతో ఆమె ఆనందానికి అవధులు లేకుంగా పోయాయి. ఇప్పుడు ఈ చిత్రమే కాకుండా తమిళంతో అజిత్‌తో ఒకటి తెలుగులో మరో రెండు సినిమాలు సైతం అమ్మడి చేతిలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలాఉంటే.. ఇప్పటికే వెంకటేశ్ సూపర్ హిట్ చిత్రాలు నువ్వు నాకు నచ్చావ్', మల్లీశ్వరి' చిత్రాలకు త్రివిక్రమ్ రచన చేశారు.

Printed, Published and Owned by **RAVU RAJITHA**, Printed at **KAKATHIYA PRINTERS**, LN Colony, Uppal IDA, Uppal. **Editor: RAVU NAGI REDDY**. **RAJAMUDRA PUBLICATIONS**, Peerzadiguda, Medchal - Malkajigiri Dist. Telangana - 98, **RNI NO : TELTEL/2024/86684**, Contact No :98484 83466 9182474575, MAIL ID: rajaamudranews@gmail.com